


నేటి దినపత్రిక

# సూర్య

ప్రకాశం బాపట్ల

www.suryaa.com

గురువారం | 3 జులై 2025 | పేజీలు 8







## ఇంటింటికి వెళ్లిన 'సుపరిపాలనలో తొలి అడుగు'









## 4న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన

- రూ.1290 కోట్లతో తాగునీటి పథకానికి శంకుస్థాపన
- హెలీప్యాడ్, సభావేదిక వద్ద కట్టుదిట్టమైన భద్రత
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే కందుల, కలెక్టర్, జనసేన నేతలు



మార్కాపురం, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి జల్ జీవన్ మిషన్ ద్వారా రూ 1290 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకం శంకుస్థాపన మహెూత్సవానికి ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురానికి విచ్చేస్తున్న నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను

మిగతా 3లో

## టిడిపికి కార్యకర్తలే బలం: మంత్రి స్వామి

### కష్టపడి పనిచేసే వారికే పదవులు: దామచర్ల సత్య




టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం ఐఓసీ ఎదురుగా ఉన్న దామచర్ల సత్య కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మంత్రి స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుంచి కార్యకర్తలే వెన్నుదన్నుగా నిలిచారని

మిగతా 3లో

### విధుల పట్ల అంకితభావం

## పాలనలో నిబద్ధత

- 'ప్రజల ఆశయాలకు తోడుగా జిల్లా పాలనాధికారి
- ఏడాది పాలనలో ప్రజల మనసులను చొరగొన్న కలెక్టర్ వెంకటమురళి
- నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు శ్రమ
- పి4లో రాష్ట్రంలోనే ప్రథమం
- తరతరాలు పేదరికంలో ఉన్న గిరిజనులకు ప్రభుత్వ ఫలాలు
- ఎస్టీల ఆధార్ నమోదు శ్రీకారం, గిరిజనులు, దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్
- చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపులో కలెక్టర్ పాత్ర
- గవర్నర్ చేతులమీదుగా బంగారం పతకం
- సంతృప్తికరంగా ఏడాది పాలన: కలెక్టర్ వెంకటమురళి



4,5 లో...



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓలు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులందరు ఈనెల 5వ తేదీ కల్లా యూనిఫాం ధరించి పాఠశాలలకు హాజరు కవాలని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారులు ఆర్. శోభా చంద్, జి. శేషుగోపాలం అన్నారు. బుధవారం నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ సర్వీస్ మేన్ కాలనీ ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించి పరిశీలించారు. ముందుగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాల రికార్డులను మరియు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులందరూ యూనిఫాం ధరించి పాఠశాలకు హాజరు కావడంపై సంతృప్తి వ్యక్తం చేసి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్కా బాపయ్య, ఉపాధ్యాయులు షేక్ ఆరిఫున్నీ స్సా ఉన్నారు.



## ఐఐఐటి సీట్లు పొందిన విద్యార్థులకు అభినందన వెల్లువ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామ మంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9 మంది విద్యార్థిని విద్యా ర్థులు ఐఐఐటి సీట్లు సాధించారు.బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు మాచర్ల మోహనరావు అధ్యక్షతన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు.సభకు ముఖ్య అతిథులుగా ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ లు విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దుర్గాదేవి,జి రవి లు పాల్గొనగ,ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఎన్ దేవరాజ్ పాల్గొన్నారు.బాపట్ల జిల్లాలో 43 ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించగా భట్టిప్రోలు మండలనాకి 18 సీట్లు రావటం ఆనందంగా ఉందని ముఖ్య అతిథులు అన్నారు.



## వేమూరులో సాల్వేషన్ ఆర్మీ వ్యవస్థాపక దినోత్సవం

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: సాల్వేషన్ ఆర్మీ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం వేమూరులో సంగతులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాల్వేషన్ ఆర్మీ జెండాను పాస్టర్ బాబురావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 160 సంవత్సరాలుగా 185 దేశాల్లో దేవుని సేవలోనే కాక సమాజ సేవలో సాల్వేషన్ ఆర్మీ చేస్తున్న సేవలు ప్రపంచవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.ప్రతి ఒక్కరు దేవుని తెలుసుకోవాలని ఆయన చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని సాల్వేషన్ ఆర్మీ సూచిస్తున్నట్లు పాస్టర్ బాబురావు వివరించారు.ఈ సందర్భంగా మిఠాయిస్ పంచిపెట్టి వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో సాల్విషన్ ఆర్మీ సంఘ పెద్దలు, కట్టుపల్లి యోహాను,సంఘస్తులు పాల్గొన్నారు.

## మాధవ్‌తో బలంగా భారతీయ జనతా పార్టీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ విధేయతకు చిత్తశుద్ధికి నిదర్శం పివిఎన్ మాధవన్ ఎంపిక చేయడమేనని బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరిముల్లా, పరిమి రామకృష్ణ సాయి అన్నారు. కరిముల్లా స్వగృహంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే వారిని బీజేపీ పార్టీ ఎప్పుడు ఆదరిస్తుందన్నారు.మాధవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ రాష్ట్రంలో బలమైన శక్తిగా ఏర్పడుతుందన్నారు.

# గ్రామ పంచాయతీల్లో సుపరిపాలనకు తొలి అడుగు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు మీకు అందాయ అని జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నాడు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మరియు శివప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం నిజాంపట్నం పంచాయతీ కోసూరివారి పాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు గురించి వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ బోట్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి, సీని యర్ నాయకులు ఖాదర్ బాబు, లంకే మీరయ్య, బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు, యేమినేని కృష్ణ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో...

కల్లిపాలెంలో దాసరి వెంకటేశ్వరరావు (డివి ఆర్) ఆధ్వర్యంలో కూచినపూడి లో మండల పార్టీ అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్) ఆధ్వర్యంలో, అడవులదీవి , కొత్తపాలెం లో కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్. ఓగిబోయిన వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామాలలోకి వెళ్లి



సుపరిపాలన ముందడుగు కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజలను సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, ఐ టి డి పి మండల పార్టీ అధ్యక్షులు పరిశ నాగ కిషోర్, కూచిపూడి మోహన్ రావు, సొంటి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెల్లటూరు, భట్టిప్రోల్లో నూతన వైద్యులు నియామకం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలో ని భట్టిప్రోలు, వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతనంగా వైద్యులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇరువురు వైద్యులు, భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యురాలు నియామకం జరిగింది.ఈ మేరకు బుధవారం ఎంపీపీని వైద్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడికక్కడ మురుగునీటిపారుదల లేక,నీరు నిల్వ ఉండి ప్రజలకు అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు.దీనిపై ఆశ కార్యకర్తలు ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న నీటిలో దోమ వృద్ధి చెందకుండా మందులు పిచికారి చేయాలన్నారు.ఎంపీడీవో ఎస్ వెంకటరమణ మాట్లాడుతూ రహదారుల వెంట చెత్తాచెదారం పేరుకుపోతుందని దానిని పారిశుద్ధ్య కార్మికులతో తొలగించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంద న్నారు. అంగన్వాడీలు,ఆశా కార్యకర్తలు, సచివా లయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది కూడా ఉమ్మడిగా ప్రజలకు చెత్తాచెదా రంపై అవగాహన కల్పించాలన్నారు. మండల విద్యా శాఖ అధికారి నీలం దేవరాజ్ మాట్లాడు తూ శానిటేషన్ పరిశుభ్రతపై పాఠశాల విద్యా ర్థులకు కూడా ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహి ంచి అవగాహన కల్పించటంజరుగుతుందన్నారు.

## పంట బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క రైతు వేసిన పంటకు బీమా కట్టుకోవడం వలన పంటనష్టం వచ్చినపుడు ఈ బీమా పథకం వారికి ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వరి పంట సాగు చేసే రైతులు ఎకరానికి 8 వందల ప్రీమియం చెల్లించి ఆగస్టు 15వ తేదీ లోపు మీ సమీపంలోని రైతు సేవా కేంద్రం దగ్గర పీ,ఎం, ఈ, బి, వై, పథకంలో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తక్కువ చేసి దిగుబడి ఎక్కువ పొంది భూమి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని తెలిపారు. రైతు సేవ కేంద్రంలో కేజీకి 5 రూపాయల సబ్సిడీపై వరి విత్తనాలు అందించడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలి అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పుప్పాల నాగేశ్వరరావు, ఏఈఓలు, ఎన్. జాన్ బి, కే. వరప్రసాద్, విఏఏలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గం పిట్టల వానిపాలెం మండలం మంతెన వారి పాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, మంతెన వారి పాలెం గ్రామ సర్పంచ్ వెంకటపతి రాజు, మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కనుమూరి సాంబమూర్తి రాజు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పదరబోయిన మోహన మురళి, అల్లూరు టిడిపి నాయకులు బదుగు కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల తెదేపా నూతన కార్యవర్గం

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: జాతీయ తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు అమృతలూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ సభ్యులను శాసనసభ్యులు ఆనందబాబు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.నూతనజిమండల పార్టీ అధ్యక్షులుగా కొత్తపల్లి రవీంద్ర బాబు(పెద్ద బుల్లబ్బాయి), ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి మాథ్యూస్,ప్రధాన కార్యదర్శిగా పాములపాటి వెంకట సుబ్బారావు,కార్యనిర్వాహణ కార్యదర్శులు గా కొత్తగర్ల మురళి కృష్ణ,ఉసరపు వెంకటేశ్వరరావు, కావూరు కృష్ణరావు,కార్యదర్శులు గాషేక్ నాగూర్ బాషా,వేజెండ్ల పద్మావతి,ఉల్లగుంట జగదీష్,కోశాధికారి గాతాతా నాగేశ్వరరావు, క్లస్టర్ కమిటీ కన్వీనర్లుగా3వ క్లస్టర్ కన్వీనర్ మట్లపూడి జైపాల్ రాజు,4వ క్లస్టర్ కన్వీనర్ పల్లెంపాటి బాలాజీ లు ఎన్నికయ్యారు.ఈ నూతన కార్యవర్గాన్ని వేమూరు శాసన సభ్యులు మరియు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అభినందించారు. అమృతలూరు మండల తెలుగు దేశం పార్టీ ని బలోపేతం చేయాలని ఆనందబాబు దిశా నిర్దేశం చేసారు.



## సకల సౌభాగ్యాలు: బ్రహ్మశ్రీ

నగరం, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని తిరువూరుకు చెందిన బ్రహ్మశ్రీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జిల్లేపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని శ్రీ వెంకటేశ్వరస్వామి లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామికి తిరువూరుకు చెందిన బ్రహ్మశ్రీ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. శాస్త్రోక్తంగా దేవరపల్లి శివనాగేశ్వరరావు, కుప్పాల వెంకటాద్రి, బెల్లంకొండ ఫణిరాజవరప్రసాద్, చుండూరు రవికుమార్, చావా గోపాలరావుల దంపతులచే కళ్యాణం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో చావా గోపాలరావు, పొన్నపల్లి సత్యనారాయణ, జంజనం హేమశంకరరావు, పడమట వెంకటేశ్వరరావు, చింతల మురళీకృష్ణ, అర్చకులు శానం సౌభాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం మార్కెట్ కమిటీలు కృషి చేయాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీలు కృషి చేయాలని రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌అన్నారు. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం బుధవారం ఉదయం జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు ప్రభుత్వంపై పోరాటంచేసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్నామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో మార్టూరు మాదిరిగా పి.గుడిపాడు వద్ద ఆరు ఎకరాల విస్తీర్ణంలో దుకాణాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచేలా తెదేపా ప్రభుత్వం నాటి 'అన్నగారి సంత' నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రెండేళ్ల పాటు అటు రైతులకు, ఇటు వినియోగదారులకు వారధిగా పని చేసిన అన్నగారి సంత రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంమైందన్నారు. తదనంతరం వచ్చిన వైకాపా సంతలో కూరగాయలు





అమ్ముకునే రైతుల నుంచి డబ్బులు వసూలు చేసి చెడ్డపేరు తెచ్చారన్నారు. తక్షణం పాలకమండలి, కార్యదర్శి, సిబ్బంది సమన్వయంతో పని చేసి తక్షణం అన్నగారి సంతను పునఃప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకశ్రేణి కార్యదర్శి సూర్యప్రకాష్ రెడ్డి, తహసీల్దార్ జి.శ్రీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారం

అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వరగాని పద్మావతి, వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులుగా చింతా వెంకటేశ్వరరెడ్డి, గుంజి రామాంజనేయులు, రేణుక, కర్నాటి పూర్ణచంద్రరావు, కొప్పర్తి నాగరాజ, మద్దుమాల నారయ్య, మేకల అంకమ్మ, పూనాటి పద్మ, రాయపాటి రామాంజమ్మ, షేక్ రహిమూన్ బి, బొప్పూడి భారతి, కురిచేటి వెంకట సుబ్బారావు, మిద్దెబోయిన పాపారావు తోపాటు మరికొందరు ప్రమాణస్వీకారం చేశారు. తెదేపా, భాజపా, జనసేన నేతలు పాల్గొన్నారు.





# ఆర్థిక ఇబ్బందులున్నా.. హామీల అమలులో మిన్న: మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో కొత్త బెంచ్ మార్క్ సెట్ చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని బల్లికురవలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ముందుగా బల్లికురవ నాలుగు కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎస్ఆర్ నిధులతో 16 తోపుడు బళు చిరు వ్యాపారులకు,8 ట్రై స్కూటీలను దివ్యాంగులైన లబ్ధిదారులకు అందజేశారు. ఆ తరువాత ఎస్సీ, బీసీ కాలనీలతో పాటు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో అందించిన సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో మాట్లాడి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో చిన్ని చిన్న సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు సత్వర న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ క్షేత్ర స్థాయి వరకు పథకాలు అమలయ్యేలా సంక్షేమ ఫలాలు అందేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ప్రజలకు సహకరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు,కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# మాటతప్పం.. అభివృద్ధిని మరువం

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

ఏడాది కూటమి పాలనలో ప్రజలంతా ఆనందం

ఆర్థిక లోటులోనూ సూపర్ సిక్స్ పథకాలు అమలు

అభివృద్ధిలో ఒంగోలును రూపురేఖలు మారుస్తా

ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

### 5,6 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాట తప్పలేదు, అభివృద్ధిని మరవలేదు.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేస్తున్నామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. బుధవారం ఒంగోలు నగరంలోని 5, 6వ డివిజన్‌లోని గోపాల్‌నగర్ 4వ లైన్ వద్ద నుండి 'సుపరిపాలనలో తొలి అడుగు'ను ప్రారంభించారు. ముందుగా డివిజన్‌లోని తురుపతమ్మతల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అనంతరం అడుగు కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ డివిజన్‌లో పర్యటించడం జరిగినది. గత 5 ఏళ్లలో జరిగిన విధ్వంసం, ఆర్థిక లోటును పూడ్చుకుంటూ సంపద సృష్టితో అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఏడాదిలోనే డివిజన్‌లో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఏత్తున చేపట్టడం జరిగిందన్నారు. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లి వందనం ఇస్తున్నాం, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం అన్ని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు త్వరలో మొదటి విడతలో అన్నధాత సుఖీభవ ఇవ్వడం జరుగుతున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు, క్లస్టర్ కన్వీనర్, కో-కన్వీనర్‌లు, డివిజన్ పరిశీలుకులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, ప్రజలు పెద్ద ఏత్తున పాల్గొన్నారు.

# టిడిపికి కార్యకర్తలే బలం: మంత్రి స్వామి

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. ప్రతి కార్యకర్తకు ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ తగిన న్యాయం చేసేందుకు బీమా పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. దేశంలో పార్టీకి కోటి మంది సభ్యత్వమున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని తెలిపారు. కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంతో దూసుకుపోతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్రంలో అన్ని రకాల అభివృద్ధి కొరకు తమ ప్రభుత్వం కృషి చేస్తుంది తెలిపారు. ఇప్పటికే తమ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుకున్నట్లు తెలిపారు. అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం తో పాటు అనేక పరిశ్రమలను తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేసి కుప్పం లాగా తీర్చిదిద్దామని మంత్రి డాక్టర్ స్వామి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రారంభం నుండి ఇప్పటివరకు కార్యకర్తలు కృషి మరువలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇరువురు నిరంతరం కార్యకర్తల క్షేమం కోసం ఆలోచన చేసి వారి భవిష్యత్తు కొరకు బీమా పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. నియోజకవర్గంలో 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసామని, మిగిలిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం, రాష్ట్రంలోని పోర్టులు, ఆర్బర్లు పూర్తి చేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం అమ్మకు వందనం, పింఛన్లు, ఉచిత సిలిండర్లు ప్రజలకు అందజేసింది అని తెలిపారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కారుకులయ్యారని తెలిపారు. దామచర్ల కుటుంబానికి నియోజకవర్గ ప్రజలకు ఉన్న అనుబంధాన్ని ఎన్నడు మర్చిపోను అని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని దామచర్ల సత్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకస్వాములు, అబ్జర్వర్స్, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 4న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన

**మొదటి పేజీ తరువాయి** ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా రూ 1290 కోట్ల రూపాయలతో చేపట్టనున్న తాగునీటి పథకం శంకుస్థాపన మహోత్సవానికి ఈనెల 4న ఉప ముఖ్యమంత్రి మార్కాపురం పర్యటనపై బుధవారం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలిసి జిల్లా అధికారులతో సమావేశమై ముందస్తు ఏర్పాట్లుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులకు కేటాయించిన విధులను సమర్థంగా నిర్వర్తించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి వచ్చే హెలిప్యాడ్, సభా వేదిక వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు క్రౌడ్ మేనేజ్మెంట్ పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంపై అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమాలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సమర్ధంగా నిర్వహించడంతో పాటు అవసరమైన ప్రదేశాల్లో మొబైల్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సుమారు పది వేల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని, అందుకనుగుణంగా సభా వేదిక, పార్కింగ్ ప్రదేశాల్లో బ్యారికేడింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. సభా వేదిక ప్రాంగణంలో అవసరమైన మెడిసిన్‌తో వైద్య సిబ్బందిని నియమించాలని, కార్యక్రమానికి హాజరు ప్రజలకు ఎలాంటి సౌకర్యం లేకుండా సీటింగ్ ఏర్పాట్లుతో పాటు మంచినీరు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, మార్కాపురం డిఎస్పి నాగరాజు, జన సేన పార్టీ మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జి ఇమ్మడి కాశినాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణలతో కలసి సభా ఈ, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లుపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సూర్య www.suryaa.com





















**ప్రజల ఆశయాలకు తోడుగా జిల్లా పాలనాధికారి**
**ఏడాది పాలనలో ప్రజల మనసులను చూరగొన్న కలెక్టర్ వెంకటమురళి**
**నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు శ్రమ**
**వరదల వేళ కలెక్టర్ స్పందించిన తీరుపై ప్రశంసలు**
**పి4లో రాష్ట్రంలోనే ప్రథమస్థానం సాధించిన జిల్లా**

**తరతరాలు పేదరికంలో ఉన్న గిరిజనులకు ప్రభుత్వ ఫలాలు**
**ఎస్టీల ఆధార్ నమోదు శ్రీకారం, గిరిజనులు, దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్**
**చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపులో కలెక్టర్ పాత్ర**
**గవర్నర్ చేతులమీదుగా బంగారం పతకం**
**సంతృప్తికరంగా ఏడాది పాలన: కలెక్టర్ వెంకటమురళి**

# విధుల పట్ల అంకితభావం.. పాలనలో నిబద్ధత

**ఆయనకు కలెక్టర్ ఉద్యోగం అంటే గొప్ప హోదా అని ఏనాడు అనుకోలేదు. ఇదంతా బాధ్యతగానే భావించారు. విద్యార్థి దశ నుంచే ప్రజలకు సేవ చేయడం ఎలా అని ఆలోచించేవారు. దీనికి ప్రభుత్వ ఉద్యోగమే సరైన మార్గం అని ఎంచుకున్నారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ లక్ష్యసాధన దిశగా అడుగులు వేయడంతో పేదరికం ఆయనకు అడ్డు కాలేదు. మొదట సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగంలో చేరారు. తనకిచ్చిన పనిలో ప్రజల ప్రేమను పొందారు. ప్రజాసేవకు పరిధి పరిమితంగా ఉండడంతో ఇంతకంటే ఉన్నత ఉద్యోగానికి వెళ్లాలని ఆకాంక్షించారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి.. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్ర ప్రథమ ర్యాంకర్‌గా నిలిపింది. ఆయనే మన బాపట్ల జిల్లా కలెక్టర్ జరుగు వెంకటమురళి.**

సూర్యప్రతినిధి, బాపట్ల

సబ్ కలెక్టర్‌గా పరిపాలన విభాగంలోకి ప్రత్యక్షంగా ప్రవేశించిన ఆయన 2024 జులై 4న బాపట్ల జిల్లా కలెక్టర్‌గా చేరడంతో ఆయనకు బాధ్యత మరింతగా పెరిగింది. ఇలా ఉద్యోగన్నతి పొందడం, తనలో ఉన్న సేవాగుణానికి అధికార పరిమితులు అధికమయ్యాయి. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రతిక్షణం అంకితభావం దర్శనమిస్తోంది. సమాజంలో నిరాదరణకు గురైన దివ్యాంగులు, ఎస్టీలకు న్యాయం చేయాలని ప్రతినెల నాలుగో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తూ సేవలందిస్తున్నారు.

**బాపట్ల జిల్లా అభివృద్ధికి**

నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ఆయన ప్రయత్నాలు ప్రారంభించారు. ముఖ్యంగా వ్యవసాయం, మత్స్య, చేనేత రంగాలలో వ్యాపార వృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించారు. బాపట్లలోని పర్యాటక వనరులను గుర్తించి వాటి అభివృద్ధికి ప్రణాళికలు రచించారు. ఈ రంగాల అభివృద్ధితో జిల్లాకే కాకుండా రాష్ట్రానికి ఆదాయ వనరు, ఆదర్శంగా మార్చడమే ఆయన లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు, సంఘాలు, కళాకారులను సమన్వయం చేసుకుంటూ వివిధ రకాలుగా ప్రణాళికలు రూపొందించారు. అవన్నీ ఇప్పుడు కార్యాచరణలో ఉన్నాయి. జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన తొలినాళ్లలోనే అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. శతాబ్దాల క్రితం బ్రిటిష్ పాలనకు ముందే విదేశీ వర్తక వాణిజ్య కేంద్రంగా ఉన్న మోటుపల్లి ఓడరేవును మరింత ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాస్త్రవేత్తలతో పలుమార్లు చర్చించారు. అలనాటి వీరభద్ర స్వామి దేవాలయాన్ని మ్యూజియం, పర్యాటక ప్రాంతంగా చేయడానికి చర్యలు ప్రారంభించారు. భూమి కేటాయించడంతో పాటు చారిత్రాత్మక సంపదగా ఉన్న వీరభద్రస్వామి విగ్రహాన్ని తెప్పించేందుకు ఏర్పాట్లు మొదలు పెట్టారు.

**విపత్తులో ప్రజలకు తోడుగా..**

కృష్ణానది వరద విపత్తులు గతేడాది సెప్టెంబర్‌లో సంభవించగా నేనున్నానంటూ లంక గ్రామాల ప్రజలకు ధైర్యం కల్పించి ప్రభుత్వ సహాయం అందించడంలో కృతార్థులయ్యారు. రాత్రి పగలు తేడా లేకుండా కృష్ణానది చెరువులోని కొల్లూరు ప్రాంతంలో ప్రజల మధ్యనే ఉండి సహాయక చర్యలు అందించారు. వరదలో చిక్కుకున్న 30 వేల మంది నిరాశ్రయులను తన కుటుంబ సభ్యులుగా భావించి అన్నీ తానై నిలిచి సేవలందించారు. వరద విపత్తుతో నీట మునిగిన గ్రామాలకు పడవల ద్వారా తాగునీరు, ఆహార పదార్థాలను ఐదు రోజులు పాటు అందించడం, తదుపరి 24 గంటల్లోనే రహదారులు, విద్యుత్తును పునరుద్ధరించారు. సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం భేష్ అని అభినందించగా, రాష్ట్ర గవర్నర్ బంగారు పతకంతో సత్కరించారు. ప్రజలకు విశేష సేవలు అందించే రెడ్ క్రాస్ సంస్థ సభ్యత్వ నమోదులోనూ బాపట్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలువగా గవర్నర్ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు.

**ఎస్టీలకు ఆధార్...**

చెరువులు, కాల్వల గట్లపై దుర్భర జీవితం సాగిస్తున్న ఎస్టీలకు జీవనాధారం కల్పించారు. వారి జీవన స్థితిగతులను గుర్తించిన కలెక్టర్ డిసెంబర్‌లో సర్వేకు ఆదేశాలిచ్చారు. 48,700 ఎస్టీలను సర్వే చేయగా 1,900 మందికి ఆధార్ కార్డులు లేనట్లుగా గుర్తించారు. వారి వద్ద ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ఆర్డీవోలు పంచనామా నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్‌తో జనన, చిరునామా ధ్రువీకరణ పత్రాలను జారీచేసి తద్వారా ఆధార్ కార్డులు అందించారు. తదుపరి పొదుపు సంఘాలలో చేర్పించి స్థిరమైన జీవనోపాధి కల్పించారు. వారికోసం ప్రతి నెల నాలుగో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తూ వారి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నారు. అలాగే దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించి తక్షణమే పరిష్కార మార్గం చూపుతున్నారు.

**పర్యాటకంపై తనదైన ముద్ర**

బాపట్ల జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్‌లో భాగంగా బాపట్ల తీర ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా మార్చడానికి చర్యలు ప్రారంభించారు. సూర్యలంక బీచ్‌లో వేలాది మొక్కలు నాటించారు. ఆయన రూపొందించిన అభివృద్ధి ప్రణాళికకు కార్యరూపం ఇస్తూ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అడవి గ్రామం వద్ద పర్యాటకులు బోట్ షికార్ చేయడానికి వీలుగా తయారు చేసిన ప్రణాళిక త్వరలో రూపుదిద్దుకోనుంది. సూర్యలంక పేరలి కెనాల్ నుంచి నిజాంపట్నం ఓడరేవు వరకు గత ఏడాది జూలై 14న ఆయన సాహసోపేతంగా పడవలో ప్రయాణించారు. మడ అడవుల మొక్కల సంరక్షణ, అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రభుత్వం అభినందించింది. వాటి అభివృద్ధికి ఆయన రూపొందించిన ప్రణాళిక అమలుకు అంగీకారం తెలిపింది. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో తీర ప్రాంతాలలో విస్తృతంగా మొక్కలు నాటిస్తున్నారు.

**పి4లో రాష్ట్రంలోనే ప్రథమం**




అత్యంత నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానానికి స్వీకారం చుట్టింది. రాష్ట్రమంతా చేపట్టే ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెద్దగొల్లపాలెంలో ప్రారంభించారు. జిల్లాలో ఇలాంటి 62,388 నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా నామకరణం చేశారు. వారికి ఎలాగైనా సహాయం చేయాలని 3528 మందిని మార్గదర్శిలుగా చేర్చడం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. పి4 కింద 14 కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు జీవనోపాధుల వృద్ధికి సాయమందించారు. చీరాలకు చెందిన ఓ ఆనాథ యువకుడిని డిఆర్‌డిఏ ద్వారా దత్తకు తీసుకుని రూ.50వేలు తక్షణమే సహాయం అందిచటంలో కలెక్టర్ వెంకట మురళి ప్రత్యేక చొరవ చూపారు.

**స్వచ్ఛత వైపు అడుగులు**

చెత్త రహిత జిల్లా లక్ష్యంగా కలెక్టర్ అడుగులు ముందుకు వేస్తున్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని భావించిన కలెక్టర్ పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇందుకు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులతో బాపట్లలో మే22న చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, గ్రామాల పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. రహదారులు వెంట చెత్త కనిపించరాదంటూ అధికారులకు సూచనలు ఇచ్చారు. నెల రోజుల పాటు పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. చెత్త డంప్ చేయటానికి స్థలాల లేని చోట తక్షణమే భూమి కేటాయించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**కలెక్టర్ ఔదార్యం**

పారిశుధ్యంలోనూ కార్మికుల రక్షణ చర్యలు తీసుకున్నారు. వారికి అవసరమైన గ్లౌజులు, మాస్కులు షూస్, కొబ్బరి నూనె, సబ్బులు, చీపుర్లు, పారలు వంటి పరికరాలు, పనిముట్లను కలెక్టర్ నిధి నుంచి రూ.50 లక్షలతో కొనుగోలు చేసి అందించారు. స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూనే గ్రీన్ అంబాసిడర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. అంత మాత్రమే కాకుండా పలు గ్రామాలలో పర్యటించి తడి, పొడిగా చెత్తను ఇంటి వద్దనే విభజించాలని నేరుగా ప్రజలకు వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. చెత్త నుంచి సంపద సృష్టించే విధానంపై ఫోకస్ పెట్టారు. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవటంలో కలెక్టర్ వెనకాడటం లేదు.

**అర్జీదారులకు కడుపునిండా భోజనం**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నేరుగా కలెక్టర్‌కు సమస్యలు విన్నవించుకోవడానికి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జీదారులకు ప్రతి సోమవారం ఉచిత భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఆకలితో వెనుతిరగకూడదని కలెక్టరేట్ ఆవరణలోనే ప్రతి సోమవారం, నెలలో నాల్గో శుక్రవారం జరిగే ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే అర్జీదారులకు కలెక్టర్ ఉచిత భోజనాన్ని అందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వినియోగించే సామాజిక మాధ్యమాలలో వచ్చే ఫిర్యాదులకు సైతం ఆయన తక్షణమే స్పందిస్తున్నారు. ఇటీవల కర్లపాలెం మండలంలో పేరలి గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్నారని ఓ మహిళ బాపట్ల జిల్లా కలెక్టర్ సామాజిక మాధ్యమంలో ఫిర్యాదు చేశారు. సమస్యపై కలెక్టర్ వేగంగా స్పందించారు.

**చీరాల కుప్పడం జాతీయ అవార్డు**

చీరాల కుప్పడం పట్టుచీరలకు జాతీయ అవార్డు లభించేలా కలెక్టర్ విశేషంగా కృషి చేశారు. జనవరి 9వ తేదీన కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా క్షేత్రస్థాయి పరిశీలనపై బాపట్ల చీరాలలో పర్యటించారు. చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి నివేదిక అందించడంతోపాటు కలెక్టర్ చక్కగా వివరించారు. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టుచీరలకు జాతీయ అవార్డును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 14న న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో అవార్డును కలెక్టర్ అందుకోనున్నారు. సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మరింత ప్రాచుర్యం లభించనుంది. చేనేతల కష్టాలు తీరనున్నాయి.

**పొగాకు కొనుగోలు**

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడంతో బాపట్ల జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఏర్పాటు చేశారు. చీరాల, పర్చూరు, జెపంగులూరు, ఇంకొల్లు మండలాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవడంలో ప్రధాన పాత్ర పోషించారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రయోజనం పొందేలా ప్రభుత్వ నిర్ణయాన్ని రైతుల వద్దకు చేరుస్తున్నారు. ప్రతి కేంద్రంలో కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పూర్తిస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు**

వసతి గృహాల విద్యార్థుల కష్టాలు తెలుసుకున్న కలెక్టర్ మానవతా దృక్పథంతో స్పందించారు. జిల్లాలో ఎస్సీ, బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కలెక్టర్ వెంకటమురళి దృష్టి సారించారు. పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవడానికి డిస్టిక్ మినరల్ ఫండ్ కేటాయించారు. 68 ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌తో పాటు రెసిడెన్షియల్ పాఠశాలలోనూ విద్యార్థుల మౌలిక అవసరాల కొరకు రూ. 1.18 కోట్లు నిధులు ఇచ్చారు. హాస్టల్స్ మరమ్మతుల కొరకు మరో రూ. 1.76 కోట్లు కేటాయించారు. విద్యార్థుల సౌకర్యం కోసం ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్, గ్రీజర్, కుర్చీలు, ఇచ్చారు. విద్యార్థుల సంరక్షణకు ఒక్కొక్క వసతి గృహానికి ఎనిమిది చొప్పున సీసీ కెమెరాల టీవీలను ఏర్పాటు చేశారు.

**ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు...**

జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు అనే ప్రాంతానికి గురి కాకుండా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ సిబ్బందితో సర్వే నిర్వహించారు. గుర్తించిన ప్రభుత్వ భూములకు రక్షణ చర్యలు చేపట్టారు.

**అనాధ శిశువులకు అండగా...**

అనాధ శిశువులకు ఆశ్రయం కల్పించే శిశు గృహంను కలెక్టర్ సందర్శించారు. వారి బాగోగులు చూసుకోవాలని సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు. వారిని తన తన బిడ్డలుగా భావిస్తున్నాను అంటూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు కలెక్టర్. తద్వారా నిరంతరం ఆయన పర్యవేక్షిస్తున్నారు.



## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి : ఎంపీడీవో

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎంపీడీవో నర్రా నగలక్ష్మి బుధవారం నిజాం పట్నం గ్రామంలో పర్యటించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలించారు. గ్రామంలో అక్కడక్కడ నెలకొన్న చెత్తను గుర్తించి పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను షెడ్డుకు తరలించారు. మరియు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పాఠశాల ఉండటంతో విద్యార్థుల భద్రత దృష్టిలో పెట్టుకుని కార్యాలయ ఆవరణలో మొలసిన చిన్నచిన్న చెట్లను తొలగించి ఆ ప్రాంతమంతా శుభ పరిచారు. ఆమెవెంట డిప్యూటీ ఎంపీడీవో ఎన్ .కుమార్ స్వామి, పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు ఎంఈఓ జి. శేషుగోపాలం, ఉపాధ్యాయుడు ఎన్ వి. సుబ్బారావు ఉన్నారు.



## ఆరుగురు డ్రాప్ అవుట్స్ గుర్తింపు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఎన్రోల్మెంట్‌లో భాగం భట్టిప్రోలు మండలం వెల్లటూరులోని జగనన్న కానీ లో డ్రాప్ అవుట్ విద్యార్థులు ఆరు గురిని గుర్తించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి దేవరాజు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవారిని బడికి తిరిగే వచ్చే విధంగా త ల్లిదండ్రులు,విద్యార్థుల తో మాట్లాడి పాఠశాలలో జేరే విధంగా తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కె అణ కుమారి,బి రాజ్యలక్ష్మి,కె సలామ్,కె కృపారావు 'ప్రధానో పొంద్యాయులు వి సురేష్ కుమార్ విధార్థులు పాల్గొన్నారు.

## లైసెన్స్ పొందిన మద్యం కొనుగోలు చేయండి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల్లో మద్యం కొనుగోలు చేయాలని జిల్లా ప్రొహిబిషన్ – ఎక్సైజ్ శాఖ అధికారి బి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్సు లేని వ్యక్తుల వద్ద మద్యం కొనుగోలు చేయడం ప్రమాదకరమని అవి నకిలీవి కావచ్చు అని వివాహాలు పార్టీలు లేదా ఇతర సామూహిక వేడుకలు సందర్భాల్లో మద్యమును తగ్గింపు దరకులు సరఫరా చేస్తామని మిమ్మల్ని మోసం చేసే అవకాశం ఉందని నకిలీ మద్యం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించవచ్చునని కొన్ని సందర్భాల్లో మరణానికి దారి తీయవచ్చునని తెలిపారు. అనుమానిత వ్యక్తుల వివరాలను ఎక్సైజ్ శాఖకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ వన్ డబల్ ఫోర్ జీరో ఫైవ్ కానీ బాపట్ల జిల్లా ప్రొబిషన్ ఎక్సైజ్ అధికారి చరవాణి 9849990288 కు సమాచారం ఇవ్వాలని కోరారు. మీ సహకారం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.



## పెద్దవరంలో సుపరిపాలనలో తొలి అడుగు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దవరంలో సుపరిపాలనలో తొలి అడుగు–డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించి, సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపట్ల ప్రజ లకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు సూపర్ సిక్స్ కార్యక్ర మాలతో వున్న బ్రోచర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట హరేరామ్, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు చింతల సుబ్బారావు, నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగులో మంత్రి అనగాని

### మంత్రి అనగానికి ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజలు





రేపల్లె, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నియోజ కవ ర్గంలోని కారుమూరు గ్రామం పట్టణంలోని ఒకటో వార్డులో మంత్రి అనగాని విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను క్షుణంగా తెలుసుకున్నారు. అనంతరం మంత్రి అనగాని మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు ఎన్డీయే కూటమి అందించటంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురళీధర్ రావు, నిజాంపట్నం జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, మాజీ జడ్పిటిసి మాన్యంశివమ్మ, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, రేపల్లె, చెరుకుపల్లి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, తాత ఏడుకొండలు, మేక రామకృష్ణ, గ్రామ సర్పంచ్ గుడి రమాదేవి, మాజీ సర్పంచ్ శీలం వరప్రసాద్, కొలసాని రాము, కేసన రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: సుపరిపాలన లో తోలి అడుగు కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. బాపట్ల పట్టణం వెంగళ్ విహార్ అంతరం బీసీ వార్డు చిల్లరగోళ్లపాలెం లో సుపరిపాలన లో తోలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నియోజ కవర్గంలోనే వెంగళ్ విహార్ చిల్లరి గొల్లపాలెం ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరిగి గడపగడపకు వెళ్తూ వార్డు ప్రజలను ఏడాది పాలనపై పార్టీకి సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ చలగల రాజశేఖర బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ధార అశోక్, యూనిటీ ఇన్ ఛార్జ్ కొల్లూరి వెంకట్రావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత ప్రభు త్వం మాటలు బారేడు చేతలు జానెడు అనే విధంగా ప్రచారాలకే పరిమితమైందని, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం గిద్ద లూరు పట్టణంలోని 2వ వార్డులో 'సుపరి పాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై అభిప్రాయాలు తెలుసుకొని కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన పై ప్రజల నుంచి వారి అభిప్రాయాలు సేకరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ విస్మరించి ప్రస్తుత కూటమి ప్రభుత్వం పైన బురద చల్లడం ఆగ్రహం వ్యక్తం ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## సూర్య ఘర్ పథకం వినియోగం పెరగాలి: కలెక్టర్





సూర్యా ప్రతినిధి బాపట్ల: సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సూర్య ఘర్ పథకం, పారిశుద్ధ్య కార్యక్ర మాల అమలుపై మండల స్థాయి అధికా రులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకు నేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని కలె క్టర్ చెప్పారు. ప్రజలందరికీ సూర్య ఘర్ పథ కం కింద సౌర విద్యుత్ అందించడానికి ప్రభు త్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగా హన కల్పించాల న్నారు. ప్రజలను విస్తృతంగా చైతన్య పరచాల న్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖా స్తుల నమో దు, రుణ సదుపాయం, యూనిట్ రౌండింగ్ పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండా లన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతోనే పురోగతి సాధ్యమన్నారు. చుండూరు, చీరాల, చినగం జాం మండలాల్లో సూర్య ఘర్ పథకం అమలు లో పురోగతి సాధించడంపై కలెక్టర్ అభి నందిం చారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, నిబంధ నల ప్రకారం చెత్తను తొలగిస్తూ పర్యా వరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. నిర్లిప్త ంగా వ్యవహరిస్తే వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటా యన్నారు. డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓ పిఆర్డీ లు, సెర్ప్, మెప్మా అధికారులు, పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న బిజేపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా శ్రీ శైలంలో ప్రముఖ దేవస్థానం మల్లికార్జున స్వామిని భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శం కర్, భారతీయ జనతా పార్టీ పుంగనూరు అసెంబ్లీ ఇంఛార్జి మదన్ మోహన్ దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలకు సకాలములో వర్షాలు కురవాలని ,ప్రజలు పాడిపంటలతో సుఖ సంతో షా లతో జీవనం అయ్యేలా ప్రజలకు వరాలు యివ్వా లని కో రారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధూళిపాళ్ల ఆదిశేషయ్యను పరామర్శించిన గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని గుంటుపల్లి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో ధూళిపాళ్ల ఆదిశేషయ్య భార్య ప్రసన్న ఇటీవలే అనారోగ్యంతో పరమ పదించారు. బుధవారం దశదిన కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై ప్రసన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు మల్లినేడి గోవిందరావు, ఎంపిటిసి సభ్యులు ధూళిపాళ్ల పున్నారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## టిడిపి కార్యకర్తను పరామర్శించిన కందుల రోహిత్ రెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ వలి ట్రాక్టర్ ప్రమాదం వలన గాయం చెందాడు. విషయం తెలుసుకున్న మార్కాపురం టిడిపి యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి చెన్నారెడ్డి పల్లి గ్రామంలో గల తన ఇంటి వద్ద గల షేక్ వలిని పరామర్శించారు. రోహిత్ రెడ్డి వెంట మాజీ కోప్షన్ షేక్ అఫ్రోజ్, కలజువ్వాలపాడు టిడిపి నాయకులు మేకల అచ్చిరెడ్డి, టిడిపి నాయకులు బొప్పరాజు శ్రీకర్ ఉన్నారు.

## నేడు హరిహర గోకులానికి పీఠాధిపతులు రాక

ముండ్లమూరు మేజర్‌న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింగరకొండలో గల శ్రీహరి హర గోకులానికి గురు వారం పీఠాధిపతులు రానున్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో లోకకళ్యాణార్థం పీఠాధిపతులు రానున్నారని హైందవ సేవా సమితి కార్యకర్త పిన్నింటి గోపికృష్ణ తెలిపారు. శ్రీశ్రీ 1008 అనంత శ్రీవిభూషిత రసిక పీఠాధీశ్వర్ మహంత్ శ్రీ జనమే జ శరణ్ జి మహారాజు స్వామి, విశ్వకుటుంబ అఖరా స్వామీజీ పద్మావతి శ్రీ చిన్న మస్తాన్‌దేవి పూజ శ్రీ శంకర విశ్వేశ్వరనంద స్వామి హరిహర గోకులానికి రానున్నారు. గోకులంలో పీఠాధిపతులు ఆధ్వర్యంలో గోపూజ నిర్వహిస్తారు భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించి పీఠాధిపతుల ఆశీర్వాదములు తీసుకొని అమ్మవారి తీర్థ ప్రసాదంలో స్వీకరించాలని గోపికృష్ణ కోరారు.

## నూతన సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసే స్థలాన్ని పరిశీలించిన కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏలూరు గ్రామ పంచాయతీలో రూ.3.90 కోట్లతో నిర్మించనున్న 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని బుధవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నూతన సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేస్తారన్నారు. ఆయన వెంట విద్యుత్ శాఖ ఏడి సత్యనారాయణ, పొదిలి ఏ డి ఏ హరిబాబు, ఈ ఈ శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా కార్యదర్శి షేక్ గౌస్ బాషా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డాక్టర్ ఇమాంస సాహెబ్ మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు తానికొండ వెంకటరావు, కట్టా బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి



పొదిలి, మేజర్‌న్యూస్: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ వలి కోరారు.ఆ మేరకు ఒంగోలులోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆయన దివ్యాంగుల సంక్షేమ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్. సువార్త ను కలిసి దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## నేడు చీమకుర్తిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సబ్ స్టేషన్ మరమత్తులు దృష్ట్యా 3వ తేదీ గురువారం చీమకుర్తి పట్టణమునకు చెంది యున్న గృహ, గృహేతర, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఉదయము 10.00 నుండి సాయంత్రము 4.00గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ, చీమకుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గ్రామ బీసీ కాలనీలో సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్ని సంక్షేమం చేసిన కరపత్రాలను సంతనూతల పాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వర రావు, మండల సెక్రటరీ మండపల్లి శ్రీనివాసరావు, మండవ జయంత్ బాబు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, బీజేపీ అధ్యక్షులు రమణ, గ్రామ పార్టీ అధ్యక్షులు రఘు, నువ్వుల శివకృష్ణ, దార్ల రామారావు, ఎంపీటీసీ దుర్గా భవాని, పోతినేని శ్రీనివాసరావు, భాను, దండే రామారావు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### మాజీ ఎమ్మెల్యే పాపారావు



దరిశి మేజర్‌న్యూస్: కలియుగశిషు పాలుడు జగన్మోహన్ రెడ్డి అని తప్పు మీద తప్పు చేసుకుంటూ పోతున్నాడని ఇప్పటికే వైకాపాను ప్రజల నామరూప లేకుండా చేశారని ఆ పార్టీని బంగాళాఖాతంలో కలిపేది ఖాయమని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మంచి ప్రభుత్వకార్యక్రమాన్ని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో దర్శి పట్నంలోని 18వ వార్డులో రామ చంద్రపురం గ్రామంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు క్లస్టర్ ఇన్చార్జులు రూపునేని రామారావు నానా బాల అంకయ్య నారపు శెట్టి మధు నారపు శెట్టి శీను జూపల్లి కోటేశ్వరరావు గుర్రం బాలకృష్ణ రూపునేని వెంకట్రావు కర్నాటి నారాయణ అంబటి గోవిందరెడ్డి వాసు గ్రామ నాయకులు పిచ్చయ్య కృష్ణా రాంబాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో నిరుపేద జీవితాల్లో గణనీయ మార్పు

### పరిపాలనలో మొదటి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నిరుపేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని దీంతో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఒకటో వార్డులో నిర్వహించిన సుపరిపాలనలో మొదటి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, ఏఎంసీ చైర్మన్ ఇమాం సాహెబ్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మండల యువ నాయకుడు దోర్నాల అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది ఎస్.ఎం భాష, షబ్బీర్ , మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు తానికొండ వెంకటరావు, మైనార్టీ నాయకులు షేక్ యాసిన్, కల్లూరి సోమయ్య జ్యోతి మల్లికార్జున, వీరిశెట్టి సురేష్ ,అల్లబకాష్, టెంట్ హౌస్ రాము, ముల్లా జిలాని ,మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షాహనాజ్ బేగం, షేక్ మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే కౌలు రైతు కార్డులు తప్పనిసరి: ఏఓ

దర్శి మేజర్‌న్యూస్:ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే కౌలు రైతులు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే.రాధా కోరారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం పోతవరం, దేవవరం రైతు సేవా కేంద్రాల్లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ అధికారి కె.రాధ మాట్లాడుతూ భూమి లేకుండా పంట పండిస్తున్న ప్రతి ఒక్క రైతు కౌలు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా ఖరీఫ్ సీజన్ సంబంధించి ఇన్సూరెన్స్ రేట్లు నిర్ణయించబడింది. మీ లిస్టులో పేరు లేకపోతే దగ్గర్లో ఉన్న రైతు సేవా కేంద్రంలో సంప్రదించి తగు డాక్యుమెంట్లు ఇచ్చినట్లయితే వాళ్ళు కూడా అన్న దాత సుఖీభవ వర్తిస్తుంది కాబట్టి రైతులందరూ ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎలు రవీంద్ర, విష్ణు రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రవీణ్‌ను సన్మానించిన సిబ్బంది



ముండ్లమూరు,మేజర్‌న్యూస్:మారెళ్ళ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్‌ను సిబ్బంది ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వైద్య వృత్తి సేవా భావంతో కూడినదని దీనిని వైద్యుల ద్వారా పేద ప్రజలు మధ్యతరగతి వారు గ్రామీణ ప్రజలు పట్టణ ప్రజలు అనే తేడా లేకుండా అందరికీ అందిస్తారని వారికి ప్రజలు అందరూ కృతజ్ఞులై ఉంటారని ఈ సందర్భంగా సిబ్బంది అన్నారు వైద్యులతోనే ఈ ప్రపంచం ఆరోగ్యంగా సంతోషంగా నడుస్తుందని కొనియాడారు. కార్యక్ర మంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి వెంకట్రావు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె ఏ రాజు, పిహెచ్సి హెడ్ క్వార్టర్ సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ కోవి ఆనంద్ స్టాఫ్ నర్సులు ఆదిలక్ష్మి వెంకటేశ్వరమ్మ గ్రామాల్లో పనిచేయు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జయశ్రీ రాజేశ్వరి రత్నకుమారి, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులందరికీ కౌలు రైతుల కార్డులు అందించాలి: తహసీల్దార్



పంగులూరు, మేజర్‌న్యూస్:అర్హత కలిగిన కౌలు రైతులం దరికీ కౌలు రైతులకార్డులు అందించాలని మండల తహసిల్దార్ పి సింగారావు అన్నారు. బుధవారం పంగులూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో తహసిల్దార్ సింగారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 2500 మందికి కౌలు రైతుల కార్డులు మంజూరు చేయాల్సిన్నారు. వాటిని వీఆర్వో, అగ్రికల్చర్ అసిస్టెంట్లు కలసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జాయింట్ ఎల్‌పిఎంలను విడదీయడానికి, మండ లంలో 567 చేయవలసి ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయా లని గ్రామ సర్వేయర్, వీఆర్వోలను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ సింగారావు, అన్ని గ్రామాల వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ



దర్శి మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాలతో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు టిడిపి నాయకులు పరిటాల సురేష్ తెలిపారు. చంద్రన్న పచ్చదనం కార్యక్రమం, లంకోజనపల్లి గ్రామంలో గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ ఆదేశాలతో, గురువు అచ్చెన్నా యుడు ఆసీసులతో,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కు గూడూరి బాల గురవయ్య అధ్యక్షతనా గ్రామస్తులు లకు,మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మానవ వాలి మనుగడకు మొక్కలు లేకపోతే ప్రమాదం పొంచి ఉంది అని సురేష్ అన్నారు.ఒజోన్ పొరను రక్షించాలి అంటే మొక్కలు విరివిగా నాటాలి అని,అన్నారు.వాతావరణంలో సమతుల్యత గా ఉండాలి అంటే అందరు మొక్కలు నాటి పెంచాలని, ఎండలు లేకుండా వాతావరణం బాగా ఉండాలన్న మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలి

### అధికారుల సమీక్షలో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047పై బుధవారం నాడు తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ స్వర్ణాంధ్రవిజన్ యాక్షన్‌ప్లాన్ సభ్యులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. అన్ని రంగాల్లోనూ వృద్ధి రేటు 15 శాతం సాధించేందుకు లక్ష్యం మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా పరిశ్రమలు, ఉద్యాన, వ్యవసాయ రంగాల్లోనూ చక్కని పురోగతి సాధించేందుకు అవకాశం ఉందన్నారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని, ఆలక్ష్యానికి అనుగుణంగా ప్రతిఒక్కరు బాధ్యతా యుతంగా పనిచేయాలని మంత్రి డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు.

## కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

### సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్:కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కార్యకర్తలు నాయకులు ఇంటింటా తిరిగి ప్రజలకు అవగాహన కలిగించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాదైన పూర్తి అయిన సందర్భంగా బుధవారం కొనకనమిట్లలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏడాదిలో చేపట్టిన వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, మార్కాపురం ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ మండల కన్వీనర్ వరి కూటి వెంకటరామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కొనకనమిట్ల క్లస్టర్ ఇంచార్జ్ కుందూరు కాశిరెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, చిన్నారికట్ల నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పునుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, ముక్కాల శ్రీనివాస్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జీలు వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, మొవ్వ కాటంరాజు, నాయకులు ఎం. నరసింహారెడ్డి, పి తిమోతి, పలువురు పాల్గొన్నారు.

## జడ్పీ స్కూలును సందర్శించిన విద్యాశాఖాధికారి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం మండల విద్యాశాఖ అధికారి ఐ. పురుషోత్తం బుధవారం ఆమోదిరిపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను విజిట్ చేయడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రకిట్, బోధనాభ్యసన, సమస్యలు, అభిప్రాయాలు సేకరించి, సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం చేసి, ఆహార పదార్థాలలో నాణ్యత పెంచాలని చెప్పారు. రిజిస్టర్లు అన్ని పరిశీలించారు. టీచర్స్ అందరితో సమావేశం అయ్యారు. నాణ్యమైన విద్య, విద్యార్థుల సంఖ్య పెంచడం, పాఠశాల అభివృద్ధికి సంబంధించి దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, సుధాకర్, రత్నం, ఇతర ఉపాధ్యాయనీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

### నాడు జగన్ విధ్వాంస పాలన... నేడు చంద్రబాబు సుపరిపాలన

### గోగినేనివారిపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

కొండేపి, మేజర్‌న్యూస్: గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసం, ఆర్థిక లోటును పూడ్చుకుంటూ సంపద సృష్టితో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు ప్రకాశం జిల్లా కొండపి మండలం గోగినేనివారి పాలెంలో కార్యకర్తల కోలాహంతో పండుగ వాతావరణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మంత్రి డా. స్వామి ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అనంతరం ఎస్సి కాలనీలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. ప్రజలకు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ గత 5 ఏళ్లలో జరిగిన విధ్వంసం, ఆర్థిక లోటును పూడ్చుకుంటూ సంపద సృష్టితో అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నాం. ఏడాదిలోనే ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సిమెంటు రోడ్ల నిర్మాణం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. ఈ ఒక్క గ్రామంలోనే రూ. 55 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేసాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ.4వేలకు పెంచాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.13 వేలు తల్లి వందనం ఇస్తున్నాం. మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తాం. రైతులకు త్వరలో అన్నధాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20వేలు అందజేస్తాం. ఇంటి నిర్మాణం కోసం ఎస్సి, బీసీలకు రూ.3 లక్షలు కూటమి ప్రభుత్వం ఇస్తుంది. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నాం. ఓ వైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ, మరోవైపు రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ప్రతిక్షణం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ చిత్రం మారనుందని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలి

### పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : త్వరలో పోలీసులకు శిక్షణ నేపథ్యంలో ఒంగోలులోని పోలీస్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను బుధవారం ఉదయం ఎస్పీ ఏఆర్ దామోదర్ సందర్శించారు. అనంతరం డిటిసి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, ఓపెన్ జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్‌ను ఇతర అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాటులను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్, ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మైదానం చదునుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని, రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా, గార్డన్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కొత్త పోలీసు సాంకేతికతలకు, ఆధునిక విధానాలకు అనుగుణంగా శిక్షణా ప్రణాళికలు నవీకరించాల్సిన అవసరం ఉందన న్నారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, అలాగే వర్షపు నీరు బయటకు పోవుటకు ఏర్పాట్లు చేయాలని, పరిసర ప్రాంతాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, డీటీసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, పిసిఆర్ ఎస్సై వేణు గోపాల్, ఆర్ఎస్ఐ రవి కుమార్, సిబ్బంది ఉన్నారు.

## ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తి: ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం తోటవారిపాలెంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యేలా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చీరాల నియోజకవర్గంలో శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అట్టహాసంగా ప్రారంభించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి గ్రామ పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ "ప్రజల అభిప్రాయం లేని పాలన ఉండకూడదని. ప్రజల సమస్యలు విని, పరిష్కరించే ప్రక్రియకు ఇది మొదటి మెట్టు" అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారాఇంటింటికీ వెళ్లి పెన్షన్లు, రేషన్ పంపిణీ, విద్యుత్ సరఫరా, నీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తామనివయోవృద్ధులు, మహిళలు, యువత అందరితో ముచ్చటించి వారి అభిప్రాయాలు నమోదు చేసుకుంటామని అన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తమ పాలనలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని సంకల్పించిందని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి, అధికారుల సమక్షంలో ప్రజల ఫిర్యాదులను నేరుగా విని, తక్షణ స్పందన ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత బలపడుతోందని మాలకొండయ్య ప్రజా సమస్యల పరిష్కారం నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, తోటవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బడిగింజల నాగరాజు,సీనియర్ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు, గ్రామ ఇంచార్జిలు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం మండల పరిషత్ మోడల్ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి గారి ఆర్థిక సహకారంతో 6000 విలువ చేసే వాత పుస్తకాలు, 7వేల విలువ చేసి కుర్చీలు బహుకరించారు అదే గ్రామానికి చెందిన వెంకట కోటయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సూర్యనారాయణ 10 కుర్చీలు మరియు పచ్చ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమారుడు ఉమా మల్లేశ్వరరావు 3 విలువ చేసే పెన్సిల్ పెన్ను బాక్సులు మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు, ఎస్.రమణయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మన పాఠశాలకు నా వంతు సహకారం అంటూ దాతలు ముందుకు వచ్చి పాఠశాలను అభివృద్ధి పథంలో నడుపుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు బాగా కష్టపడి చదివి పాఠశాలకు ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి మాట్లాడుతూ మన పాఠశాలకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మన పాఠశాలను మనమే అభివృద్ధి చేసుకోవాలని మన గ్రామంలోని వారందరూ సహకారంతో మన ఊరి విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పొట్టేళ్ల మాలకొండయ్య, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, మోషయ్య రంగారావు, ఎస్ఎంసి చైర్మన్ శ్రావణి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## చిన్న దోర్నాల, చిన్న గుడిపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల చిన్నగుడిపాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ అధ్యక్షతన బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు వైపాలెం ఈ .వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ప్రభుత్వం అందించే పథకాలతో పాటుగా రైతులకు పంటల సాగు విధానము ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్యకుమార్, బిఏఏలు రాజేంద్రప్రసాద్, హరిజన నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మెప్మా ఆర్పీల సమ్మె నోటీస్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మెప్మా కార్యాలయం నందు ఆర్పీల సమస్యలపై సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. సందర్భంగా మెప్మా ఆర్పీల సంఘం నాయకురాలు ఎస్కే ఫాతిమా, డి.రూతమ్మ, పి.సాయి లక్ష్మి మాట్లాడుతూ మెప్మా ఆర్పిలందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, 10 లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, పెండింగ్ వేతన బకాయిలు చెల్లించాలని, 2019 నుండి రిజిస్ట్రేషన్ అయిన ఆర్పీలకు లాగిన్ ఇవ్వాలని, పదివేల రూపాయలు ప్రభుత్వమే గౌరవేతనం చెల్లించాలని, రాజకీయ కారణాలతో ఆర్పీలను తొలగించరాదని, మహిళ మార్ట్ లో పొదుపు మహిళలు పెట్టిన పెట్టుబడులు తిరిగి సభ్యులకు చెల్లించాలని, మొబైల్ సిమ్ కార్డు ఇవ్వాలని రీఛార్జి చేయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా సమ్మె చేస్తున్నామని గిద్దలూరు సిఎంఎంకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.



## కడపరాజుపల్లి 'సుపరిపాలనలో తొలి ఏడాది' కార్యక్రమం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కడప రాజు పల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పించన్లు రూ.4వేలు, ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పిహెచ్‌సిలో మెరుగైన సేవలు, మహిళా భద్రత, ఉచిత రేషన్, యువతకు స్కిల్ ఉద్యోగ అవకాశాలు, మహిళలు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటింటికీ తిరిగి ఇది మంచి కూటమి ప్రభుత్వం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టీ.యుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, బూత్ కన్వీనర్ పెమ్మసాని మల్లయ్య, కో కన్వీనర్ ఎన్.నాగరాజు, పోలిశెట్టి శ్రీను, ఎం.సుబ్బారెడ్డి, టి.సుబ్బారెడ్డి, పి.వెంకటేశ్వర్లు, పి.మధుబాబు. ఎం.మద్దయ్య, కుటుంబ సాధికార సారథులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయానికి పూర్వ వైభవం తెస్తా



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయి పేట శాఖా గ్రంథాలయం నందు పంచాయతీ కార్యదర్శి టి.వెంకటేశ్వర రావు చేతుల మీదుగా ప్రత్యేక పేపర్ రీడింగ్ హాల్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగలకుదుటి ప్రసాద్ (లైబ్రేరియన్) మాట్లాడుతూ, సాధారణ బదిలీలలపై ఉప్పుగుండూరు నుండి దేశాయిపేట శాఖా గ్రంథాలయానికి రావడం జరిగిందని, ప్రస్తుతం లైబ్రేరియన్స్ కొరత ఉండటం వలన ప్రతి ఒక్కరు రెండు చొప్పున గ్రంథాలయాలలో విధి నిర్వహణ చేయవలసి వస్తుందని, నేను దేశాయిపేటతో పాటు చీరాలలో కూడా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నట్లుగా గ్రామ ప్రజలకు విన్నవించుకుంటూ, ఈ గ్రంథాలయాన్ని గ్రామ ప్రజల సహాయ సహకారాలతో గత వైభవాన్ని తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని పాఠకులు చదువుకునేందుకు అణువుగా ప్రత్యేక రీడింగ్ హాల్ ప్రారంభించామని విద్యార్థులు కూడా ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శాఖా గ్రంథాలయ అభివృద్ధికి మా తోడ్పాటు తప్పక ఉంటుందని గ్రంథాలయం పక్క ఖాళీగా ఉన్న స్థలాన్ని శుభ్రపరచి గార్డెన్ వాతావరణాన్ని కల్పించి కూర్చోవడానికి అనుకూలంగా సిమెంటు బల్లలు కూడా ఉండే విధంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## పందులను జనవాసాలకు దూరంగా పెంచుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: జనావాసాల మధ్య, రోడ్ల మీద పందులు తిరగకుండా ఊరికి దూరంగా పెంచుకోవాలని పందుల యజమానులకు మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియచేశారు. రేపల్లె పట్టణంలోని పందుల పెంపకందారులకు, యజమానులకు బుధవారం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షా కాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకా శము ఉన్నందున పందులను ఇళ్ల మధ్య పెంచ కుండా జనవాసాల మధ్య తిరగకుండా చూసు కోవాల్సిన బాధ్యత పందుల యజమానులపై ఉన్నదని తెలిపారు. పందుల వలన ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నందున పందులను పట్టణానికి దూరంగా తరలించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యస్. రాజశేఖర్, శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## ప్రజలను నమ్మించి మోసగించిన చంద్రబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మీ భవిష్యత్తుకు నాది గ్యారెంటీ అని చంద్రబాబు అబద్ధపు హామీలతో సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారని రాష్ట్ర వై యస్ ఆర్ సి పి అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబుతెలిపారు. బుధవారంఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం గడుస్తున్న రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే సూపర్ సిక్స్ అమలు చేశానని తెలుపుతూన్నారని,అమలు చేయలేదని ఎవరైనా అంటే వాళ్ళ నాలుక మందం అనడం చంద్రబాబు నైజానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసిన మోసాలను గుర్తుకు తెస్తూ గురువారం భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంలోని షాదీ ఖానా మీటింగ్ హాలు నందు సాయంత్రం గం 4 లకు "చంద్ర బాబు నాయుడు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ" క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధులుగా బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ మంత్రి డా.మేరుగ నాగర్జున,బాపట్ల పార్లమెంటరీ పరిశీలకులు తూమాటి మాధవరావు,వైసిపి రేపల్లె సమన్వయకర్త ఈవూరి గణేష్ మరియు వివిధ రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు పాల్గొనున్నారని అశోక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## ఇసుక అక్రమ రవాణాపై అధికారుల పరిశీలన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను టి.చంద్రశేఖర్ నాయుడు ఆర్‌డిఓ, చీరాల సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎండి మోయిన్ రెవిన్యూ పోలీస్ సిబ్బందితో కలిసి పుల్లరి పాలెం పంచాయితీ వాన్ పిక్ భూములలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలను, దేశాయిపేట పంచాయతీ పరిధిలో రైల్వే గేట్ సమీపంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలను పరిశీలించారు. ఇసుక తవ్వకాల పూర్తి వివరాలను స్థానిక వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పి తుషార్ డూడి ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడంలో ముఖ్యమైన ప్రాందేశాలలో చెక్ పోస్టు ఏర్పాటు చేస్తున్నామని అక్రమ తవ్వకాలకు పాల్పడిన, అక్రమ రవాణాకు పాల్పడిన కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై జనార్ధన్, వీఆర్వోలు పురుషోత్తం, కృష్ణవేణి, పోలీసు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరాలు సాగు చేసుకోవాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గోపాలపురం గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొగాకు సాగు కు ప్రత్యామ్నాయం గా అపరాలు సాగు కొరకు ప్రభుత్వం ఉచితం గా కందులు మరియు మినుములు సరఫరా చేస్తున్నదని సాగు చేసే రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిణి దీప్తి మాట్లాడుతూ ఉద్యాన శాఖ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రేణుక, యర్రా రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెం తహసీల్దార్‌గా పాషా



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల తహశీల్దార్ గా షాకిర్ పాషా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో బాగంగా నిజాంపట్నం నుంచి కర్లపాలెం వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ తసీల్ధార్ గా పనిచేసిన సుందరమ్మ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, ఈ ఓ ఆర్ డి ఐనంపూడి శ్రీనివాసరావు, ఎస్ ఐ రవీంద్ర,డిటి శ్రీదేవి ,పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిస్కారంకు కృషి చేస్తానని షాకిర్ పాషా తెలిపారు.

సూర్య
www.suryaa.com



# ప్రతి ఇంట్లో వెలుగు తెచ్చిన చంద్రబాబు పాలన



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి పామూరు మండలం లోని బొట్లగూడూరులో ఘనమైన ఆరంభం జరిగింది. కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పథకాలు ఇప్పుడు ఫలితాలిస్తున్నాయన్నారు. పింఛన్లు రూ.3,000, తల్లికి వందనం ద్వారా మాతృ సంక్షేమానికి ఊతమిచ్చాం, దీపం-2 కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ప్రజల ఇంటికే పాలనను తీసుకెళ్లే దిశగా తొలి అడుగు చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. వైసీపీ నిరాధారమైన ప్రచారానికి బలమైన సమాధానం ఇవ్వాలంటే ప్రభుత్వ నిజమైన పనితీరును ప్రజల కళ్లకు కట్టినట్టు చూపించాల్సిందే అంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు నిర్వాహకంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, బొల్ల నరసింహారావు, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి గుర్రం వెంకటేశ్వర్లు, కొప్పులి సురేష్, కోటపాటి నరసింహారావు, కోటపాటి రాజా, కోటపాటి వెంకటేశ్వర్లు, ఎర్రగొర్ల బాల, గుర్రాల నాగేశ్వరరావు, సయ్యద్ అమీర్ బాబు, నొస్సం నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## సోకేజ్ ఛానల్ డ్రైన్ నిర్మాణం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్ నిర్మాణం వల్ల ఖర్చు తక్కువ,వర్షపునీరు భూమిలోకి ఇంకుతుందని బాపట్ల డ్వామా పిడి ఏ వి విజయలక్ష్మి అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామం ఎస్టీ కాలనిలో పైలట్ ప్రాజెక్టు కింద మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్ ను నిర్మించేందుకు రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో వర్షపు నీరు బయటకు పోయేందుకు 150 మీటర్ల మేర మ్యాజిక్ పైలెట్ ప్రాజెక్టు కింద డ్రైన్ నిర్మాణంకు పరిశీలించమన్నారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ పి.సతీష్,ఏ పి ఓ శ్యాం,స్థానిక నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లి చిన్న,గరిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## హనుమంతపురంలో 'పొలం పిలుస్తుంది'

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంత పురం పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు వ్యవసాయ అధికారులు రవికుమార్ ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ, ఏడిఏ ఈవి రమణ రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. తదుపరి నూతనంగా హనుమంతునిపాడు మండల వ్యవసాయ అధికారి, ఉద్యానవన శాఖ అధికారిని మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో హనుమంతునిపాడు మండలం తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, చిన్నకోటయ్య, నాగోరి కోటయ్య, జెట్టబోయిన వెంకటేశ్వర్లు, శెట్టి మురళి, రూబేను, తెలుగు దేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొని అధికారులను సన్మానించడం జరిగినది.

## లైసెన్స్‌లేని వ్యక్తుల వద్ద మద్యం కొనుగోలు ప్రమాదకరం



నగరం, మేజర్‌న్యూస్: లైసెన్స్‌లేని వ్యక్తులు, గుర్తు తెలియని వ్యక్తుల వద్ద మద్యం కొనుగోలు చేయటం ప్రమాదకరమని, అలా కొనుగోలు చేసిన మద్యం నకిలీదై యుండి ఆరోగ్యానికి హాని కల్గిస్తుందని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సిఐ శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ నకిలీ మద్యం సేవించిన వ్యక్తుల ప్రాణాలకు ముప్పువాటి ల్లుతుందన్నారు. వివాహాలు, ఇతర పార్టీలు, సామూహిక వేడుకలకు తగ్గింపు ధరలకు మద్యం సరఫరా చేస్తామని చెప్పేవారిని నమ్మవద్దని, కేవలం లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాల ద్వారా మాత్రమే మందుబాబులు మద్యం కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు మద్యం విక్రయా లు చేస్తున్నట్లు గుర్తించినవారు టోల్‌ఫ్రీ నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ నెం.9440902477కు సమాచారం ఇచ్చి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని సిఐ శ్రీరామ్‌ప్రసాద్ కోరారు.

## అధికారుల సూచనలు పాటించాలి



రేపల్లె మేజర్ న్యూస్: ప్రతి రైతు అధిక దిగుబడుల కోసం వ్యవసాయ శాఖ అధి కారుల సూచనలు సలహాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు కోరారు. బుధవారం మండల పరిధిలోని చాట్ర గడ్డ కామరాజు గడ్డ పంచాయతీలలో ఏర్పాటుచేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు సూచన సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ కౌలు రైతులు సిసిఆర్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొని వాటిని పొందుకోవాలని కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రతి రైతు కు గ్రామాలలో వ్యవ సాయ శాఖ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటారని ఎలాంటి సందే హాలు అన్న వారిని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు నవీన్ సుమంత్ లక్ష్మి సాయిబాబు సౌందర్య పాల్గొన్నారు.

## నిలిచిన సర్వసభ్య సమావేశం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎంపీడీ ఓ హాజరు కాకపోవడంతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వైసీపీ ప్రజా ప్రతినిధులు బహిష్కరించారు. ఈ నెల 2వ తేదీన ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించాల్సిన సమావేశానికి నాలుగు రోజుల ముందే ఎంపీడీవో బండారు శ్రీనివాసులు అధికారు లకు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందజేసినప్పటికీ సమావేశానికి బుధవారం ఆయనే డుమ్మా కొట్టారు. సభ ప్రారంభానికి ముందు ఎంపీడీవో వస్తారని ఆశతో రెండు గంటల పాటు వేచి చూసిన ప్రజాప్రతినిధులు చివరకు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన 12 తీర్మానాలు ఇప్పటివరకు అమలుకాకపోవడంపైనా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో అధికారి అలసత్వం వహించడం ప్రతిపక్ష పార్టీకే చెందిన ఎంపీపీగా ఉన్నందునే అధికార సహకారం లేదంటూ ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు సమావేశాన్ని బహిష్కరించి, ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీం కిరణ్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా సమాచారం ఇచ్చి సభ్యులు సమయా నికి హాజరవుతుంటే అధికారులు గైర్హాజరవడం బాధాకరం అన్నారు. సమావేశ బహిష్కరణ కార్యక్రమంలో జడ్పీటీసీ చేదూరి విజయ బాస్కర్, వైస్ ఎంపీపీ మందుల ఆది శేషు నాయుడు, కో-ఆప్షన్ సభ్యుడు సాదిక్, వైసీపీకి చెందిన సర్పంచులు రామావత్ అరుణాబాయి, కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీలు ఫజుల్, ఇతర వైసీపీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పద్ధతులపై సూచనలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: దేశాయిపేట -2, 3 రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.సరిత మాట్లాడుతూ వరి పంట నందు కలుపు నివారణపై అవగాహన కల్పించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా ఏఓ వివరించారు. నాణ్యమైన వరి విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కౌలు రైతుల గుర్తుంపు కార్డులను తీసుకోవాలని తెలియచేశారు. రైతులు, కౌలు రైతులు ఈ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవలసినదిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కావ్య, మనీషా, రైతులు పాల్గొన్నారు.

## 80 మందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే నేత్ర వైద్య శిబిరాల వల్ల కంటి సమస్యలు తెలుసుకోవచ్చని రెడ్డి సేవా మిత్ర సంఘ నాయకులు ఇనుకుల కేశవరెడ్డి అన్నారు.కర్లపాలెం మండలం కప్పలవారిపాలెం గ్రామం లో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో రేపల్లె ఫోకస్ కంటి హాస్పెటల్స్ వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు కిషోర్ పాల్గొని 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.30 మందికి కళ్ళజోళ్ళ,30 మందికి శుక్లాల ఆపరేషన్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధనరెడ్డి, గ్రామ పెద్దలు కప్పల వెంకటరెడ్డి,పిట్టు శ్రీనివాసరెడ్డి, కప్పల గోపిరెడ్డి, శీలం రమేష్ రెడ్డి,పిట్టు బసివిరెడ్డి, మున్నం రత్నారెడ్డి, సమ్మెట ముక్కంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయకుమార్ కుటుంబాన్ని పరామర్శించిన దామచర్ల సత్య



టంగుటూరు, మేజర్‌న్యూస్: మం డల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, బాల మురళీకృష్ణ తండ్రి కామని రామయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఈ సందర్భాన్ని పుర స్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య బుధ వారం విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను కలుసుకొని వారిని పరామర్శించారు. ఈ సం దర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ రామ య్య నిండు నూరేళ్లు జీవించి కుటుంబ క్షేమం కొరకు కృషి చేశారని తెలిపారు. పారిశ్రామికవేత్తగా, మృదు స్వభావిగా, మనసున్న మంచి మనిషిగా జీవించారని దామచర్ల సత్య పేర్కొన్నారు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు జాతీయ కౌన్సిలర్ మెంబెర్స్ అభినందనీయం: బంగారు బాబు




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లాకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఇద్దరికీ స్థానం కల్పించడం అభినందనీయమని అన్నారు భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు. బుధవారం జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని బంగారు బాబు మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా బిజెపి కార్యకర్త సీనియర్ నాయకులు పూర్వపు ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన ముప్పల వెంకట రమణ కు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కు స్థానం కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి కి రాష్ట్ర సంఘటన మంత్రివర్యులు మధుకర్ జి కి భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే అవకాశం జిల్లా నుంచి ఇద్దరకు కల్పించడంలో బాపట్ల జిల్లాకు గౌరవంగా భావిస్తున్నాం అన్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ బాపట్ల జిల్లా వాసి అవడం మనందరికీ శుభ పరిణామం అని తెలియజేశారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లాలో బలంగా ముందుకు వెళుతుందని ప్రజల్లోకి వెళ్తూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించే విధంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బాపట్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు బ్రహ్మండం బాల నారాయణ, బిజెపి నాయకులు కొండారెడ్డి అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు ఎన్ పెరి రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసరాజు, అసెంబ్లీ కన్వీనర్ కే మనీ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, పీవీ పాలెం మండల అధ్యక్షులు శ్రీనివాసరాజు, గిరి, బాపట్ల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సభ్యులు గుండ్రెడ్డి శ్రీహరి, షేక్ కరిముల్లా, పి రామకృష్ణ, సాయి, కె.వి. రామకృష్ణ, పి శ్రీని వాసరాజు, టి గోపి మొదలగువారు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రారంభమైన 'సుపరిపాలనలో తొలి అడుగు'



కనిగిరి, మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కనిగిరి నియోజకవర్గంలో చింతలపాలెం ఎస్సీ కాలనీ, పిసిపల్లి మండలం గుంటుపల్లిలో, పామూరు మండలం బొట్లగూడురు గ్రామాలలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు .ఏడాదిలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కరపత్రాలు అందించి, ఆ కుటుంబ సభ్యులు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధి తెలుసుకుని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలిఅడుగు పూర్తి చేసిందన్నారు .30 రోజులపాటు ప్రతి ఇంటికి వెళతాం... బూత్ స్థాయి కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ స్థాయి కన్వీనర్లు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మ నేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బేరి పుల్లారెడ్డి, టీడిపి రాష్ట్ర కార్యదర్శి కె.జనార్ధన్, యారవ శ్రీనివాసులు, వేమూరి రామయ్య టీడీపి నాయకులు షేక్ అహ్మద్, వివిఆర్ మనోహరరావు, కె.మారుతీ కుమార్, గోన ప్రతాప్, జంషీర్ అహ్మద్, ఏ.ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## గంగవరంలో పడకేసిన పారిశుద్ధ్యం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగ వరం గ్రామంలో గ్రామంలోని పలు ప్రధాన వీధుల్లో, సైడ్ కాలవల్లో మురుగునీరు చేరి దుర్వాసన వస్తుంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు గంగవరం గ్రామంలోని దర్శి రోడ్డు మసీదు ప్రక్కన ఉన్నటువంటి ప్రధాని వీధిలో నూతనంగా నిర్మించిన సైడ్ కాలవలు సిమెంట్ రోడ్డు సరిగా నిర్మించకపోవడంతో సైడ్ కాలవల్లో నీరు నిలబడి రోడ్డుపైకి మురుగునీరు చేరి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారి దుర్వాసన వస్తుంది పంచాయతీ అధికారులు వెంటనే నిర్మాణం సరిగా చేపట్టి మురుగనీరు పారే విధంగా చర్యలు చేపట్టాలని వీధి ప్రజలు గ్రామ కోరుతున్నారు.



## చిన్నగంజాం పొలం పిలుస్తోంది

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఏంతో ఉపయోగకరంగా వుంటుదని మండల వ్యవసాయ అధికారి అర్.చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని పెదగంజాం, నిలయపాలెం గ్రామాల్లో బుధవారం పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇ సందర్భంగా మండల ఎఓ అధ్వర్యంలో వ్యవసాయ సహాయకులు కలసి పంట పోలలను సందర్శించి సస్యర క్షణపై రైతులకు అవగాహన కల్పించారు.ఇ సందర్భంగా మండల ఏఓ రైతులకు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఓ అర్.చంద్రశేఖర్, వివిఎ పీ.శ్రీనివాస్ ,రైతులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు

చీరాల, మేజర్‌న్యూస్: ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్, ఆల్ ఇండియా ఇన్సూరెన్సు ఎంప్లాయిస్ అసోసియేషన్, 75వ వార్షికోత్సవం సందర్భంగా చీరాల ఎల్ఐసి ఉద్యోగులు బుధవారం గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద రోగులకు అదేవిధంగా మహిళమండలి వృద్ధాశ్రమములో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. మానవుని జీవితానికి భద్రతా భరోసా కల్పిస్తున్న గొప్ప బీమా సంస్థ ఎల్ఐసి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ విజయకుమార్, సెక్రటరీ రామిరెడ్డి, ట్రెజరర్ సుబ్బారావు, మేనేజర్లు రమేష్ బాబు, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రతే మొదటి ముందడుగు: డిప్యూటీ ఈఈ కృష్ణారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: సబ్‌స్టేషన్ నిర్వహణలో అప్రమత్తతే రక్షణకు అస్త్రం అని విద్యుత్ శాఖ డిప్యూటీ ఈఈ డి.కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. జాతీయ భద్రత వారోత్సవాన్ని పురస్కరించుకొని, పామూరు సబ్‌డివిజన్ పరిధిలోని పామూ రు, సిఎస్పురం, వెలిగండ్ల సెక్షన్ల షిఫ్ట్ ఆపరేటర్లతో బుధవారం పామూరు విద్యుత్ శాఖ కార్యాల యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌సీ ఇచ్చే ముందు ఒక్క తప్పిదం కూడా ప్రాణాం తకంగా మారొచ్చు అని ప్రతి ఆపరేటర్‌కు భద్రతా జ్ఞానం తప్పనిసరి అని స్పష్టం చేశారు. సిబ్బం దికి భద్రతా మార్గదర్శకాలు అనుసరిం చాల్సిన తుది చర్యలపై కృష్ణారెడ్డి స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఈ జిలాని పాల్గొని విద్యుత్ శ్రేణుల్లో భద్రత ప్రమా ణాలు పాటించాల్సిన విధానం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన స్పందనా చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల షిఫ్ట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్‌పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న పలువురు ఉపాధ్యాయులు ఇటీవల బదిలీకాగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం అధ్వర్యంలో ఘనస న్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేయుచున్న జె.పోతురాజు, జి.లక్ష్మణ కుమార్, ఎన్. దివ్యభారతి, షేక్ రజియా, బి.చిననారాయణ, యం.సుభాషిణి, ఓ.ఓలేశ్వరరావు, జి.వేమనారాయణ, యస్.పి. రాధా కృష్ణసూరి, జె.వెంకటేశ్వరరావు, టి.వంశీ కృష్ణల ను పాఠశాల సిబ్బంది, పియంసి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విధులపట్ల అంకితభావంతో పనిచేసినపుడు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అదేవిధంగా సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచి విద్యాభివృద్ధికి కృషి చేసి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అంతేకా కుండా పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు విద్యాబోధన చేయడంలో బదిలీ అయిన ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని తెలిపి ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నీసాబేగం, పియంసి చైర్మన్ షేక్ హుస్సేనుబీ, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిట్యాల



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద గొల్లపల్లి గ్రామానికి చెందిన చిట్యాల విజయభాస్కర్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విధేయతకు పట్టంకట్టిన జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఇంటెలెక్చువల్ ఫోరం సహ వ్యవస్థాపకులు చిట్యాల విజయ భాస్కర్ రెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్టేట్ ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి గత పదహారు ఏళ్లుగా 2009వ సంవత్సరం నుండి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ప్రయాణం చేస్తున్నారు. గీతం విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విజయ భాస్కర్ రెడ్డి బెంగళూరులో 2010వ సంవత్సరంలో వైఎస్సార్ ఇంటెలెక్చువల్ ఫోరం స్థాపించారు. ఈ ఫోరం ఆధ్వర్యంలో బెంగళూరు, పూణే నగరాల్లో ఐటి ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పలు సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించారు. ప్రతిష్టాత్మక పులివెందుల, కడప ఉపఎన్నికల్లో ఫోరం టీం సభ్యులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. పార్టీ పెట్టక ముందు జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ఓదార్పు యాత్రలో చురుకుగా పాల్గొన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి గత, ప్రస్తుత వృత్తిపరమైన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీకి చెందిన కీలకశాఖ అయినటువంటి రాష్ట్ర ఐటి వింగ్ బాధ్యతలను అప్పగించారు. వైఎస్సార్ స్ఫూర్తిని, ఆశయాలను అనుసరిస్తూ ఈ బృహత్తర బాధ్యతలను అప్పగించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని న్యూస్ లైన్‌కి తెలిపారు.



## కూటమి ప్రభుత్వం పాలనలో అభివద్ధి, సంక్షేమం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు "సుపరిపాలనలో – తొలి అడుగు" కార్యక్రమంలో నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. గత 5 ఏళ్ల వైకాపా పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ, ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాహనదారులు హెల్మెట్ ధరించాలి: ఎస్సై

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కంభం టూ కనిగిరి రోడ్డులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో గుర్తు తెలియని వ్యక్తులు యాప్ ద్వారా మోసాలు చేయడం జరుగుతుంది సకాబట్టి ప్రతి ఒక్కరూ గమనించాలని తెలియజేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ-చలానా నిర్వహించారు.




## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం దేశాయి పేట పంచాయతీలో ఐటిఐ కాలనీ నందు గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పట్టబద్దుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకములు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరినటువంటి విద్యార్థులకు ప్రభుత్వము అనేక సదుపాయాలు కల్పిస్తుందని, ఈ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల అభివృద్ధి నిమిత్తము పట్టభద్రుల సంఘం పర్యవేక్షణ చేస్తూ, పాఠశాలలో ఎక్కువ మంది గిరిజనులు చదువుతున్నందున విద్యార్థులకు పలకలు, పుస్తకములు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బట్ట మోహన్ రావు, ఫౌండర్ మెంబర్ శరత్ బాబు, శేఖర్ బాబు, ప్రధానోపాధ్యయరాలు పద్మావతి, ఉపాధ్యాయ బృందం అరుణా దేవి, మార్గరేట్, ప్రమీల, నాగ మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట సమీపంలో ద్విచక్ర వాహనదారుడు రోడ్డు పై ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో కర్నూలు నుంచి గిద్దలూరు వైపు వస్తున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి జరిగిన ప్రమాదాన్ని గుర్తించి, వెంటనే ఒక వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే ఔదార్యానికి స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# వైభవంగా ప్రారంభమైన అఖండ సాయి నామ సప్తాహ వేడుకలు





కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవస్థానంలో బుధవారం సాయిబాబా అఖండ సాయి నామ సప్తాహము, గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ అఖండ సాయి నామ సప్తాహము గురుపౌర్ణమి ఉత్సవాలును ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు.తొలుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డిని స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదం అందించారు. సాయిబాబా అఖండ జ్యోతి ప్రజ్వలన సాని కొమ్ము రంగనాయకులు రెడ్డి, పద్మావతి దంపతులు చేశారు. సానికొమ్ము

## బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

మనోహర్ రెడ్డి పద్మ దంపతులు పూజలు నిర్వహించారు. ధనెంకుల తిరుమల రావు, తిరుపాలమ్మ దంపతులు గోపూజ నిర్వహించారు. సాయి భక్తులు మహిళలు వందలాది మంది సాయి నామ సంకీర్తనలతో పట్టణంలోని పలు వీధుల్లో బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఓం సాయి శ్రీ సాయి అను నామ సంకీర్తన సప్తాహం ఏడు రోజులు పాటు రేయింబవళ్ళు నిరంతరంగా ఆలపిస్తారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి, కుందురు తిరుపతి రెడ్డి, కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు తంగుటూరి గోవింద రావు, మండ్ల వెంకటేశ్వర్లు, వీసీ రామశాస్త్రి, సింగరాజు మాల కొండేశ్వరరావు, ఏసీ చెంచులు,నార్ల పాటి సాంబ శివరావు, శ్రీరాం మురళి, గాయం తిరుపతిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్వాది జయరాం, మారెళ్ళ ఉమాకాంత్,పల్లా మాలకొండ్రాయుడు, వంటేరు పెద్దన్న, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మునగా ప్రసాదు, ఇన్నమూరి సుబ్బారావు, కోటయ్య, పుల్లారెడ్డి, చెక్క చెన్నకేశవులు, వేమా రంగ, పైడిమర్రి వెంకటకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిలో ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం కనిగిరిలో ప్రారంభించారు .రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఏపీటీఎఫ్ ఒక ఉద్యమాత్మక, సేవాత్మక సంస్థ అని ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించడమే కాకుండా, విద్యా రంగ అభివృద్ధికి కూడా కట్టుబడి ఉందన్నారు .జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడూ సంఘంలో భాగస్వామిగా ఉండాలని కోరారు .సభ్యత్వం పొందిన ఉపాధ్యాయులకు సంఘ సేవలు, సాంకేతిక సహాయం, సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గదర్శనం లభిస్తుందని వారు తెలియజేశారు. గత సంవత్సరాలలో ఏపీటీఎఫ్ సాధించిన విజయాలు, ప్రభుత్వంతో జరిగిన చర్చలు, విద్యా విధానాలపై కలిగిన ప్రభావాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏపిటిఎఫ్ నాయకులు ఏ హజరత్ రెడ్డి, జి.ప్రభాకర్, దండే శ్రీనివాసులు, పి.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రముఖ వ్యాపారవేత్త, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు 67వ జన్మదిన వేడుకలు ఒంగోలులో ఘనంగా జరుపుకున్నారు. ద్రావిడ దేశం అధ్యక్షులు వి. కృష్ణారావు ఆధ్వర్యంలో ఒంగోలు భాగ్యనగర్ నాలుగవ లైన్లో ఉన్న బొమ్మరిల్లు శరణాలయంలో అనాధ విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ వేడుకల్లో కృష్ణారావు కేకు కట్ చేసి మస్తాన్ రావు ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మస్తాన్ రావుని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్గా గాని లేదా కేంద్ర మంత్రివర్గంలో స్థానం గాని కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని యువ నాయకుడు మంత్రి నారా లోకేష్‌ని బిసి వర్గాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నా అని కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బంకా చిరంజీవి, ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షులు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ , యాదవ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షుడు మల్లిబోయిన రాజు యాదవ్, నాగం వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వారానికి రెండ్రోజులు పొలం బాట

## మండల వ్యవసాయాధికారి భాస్కర్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్లో రైతన్నకు అండగా ఉంటూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చటమే పొలం పిలుస్తోంది ప్రధాన ఉద్దేశం అని చీమకుర్తి మండల వ్యవసాయ అధికారి డి.వి భాస్కర్ తెలిపారు. బుధ వారం చీమకుర్తి మండలంలో ఇలపావులూరు మరియు గాడిపర్తివారిపాలెం గ్రామాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి. వి. భాస్కర్ మాట్లాడుతూ భూసార పరీక్ష లు గురించి మరియు పచ్చిరొట్ట వాడుట వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పచ్చిరొట్ట విత్తనాల పైర్లను పూత దశలో కలియదున్నడం వలన అందులో ఉండే నత్రజని పోషకం ప్రధాన పంటలకు ఉపయోగపడి ప్రధాన పంటలలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చుని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం గురించి మరియు కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని చూచించరు.మొక్కజొన్న, కంది, వరి, పంటలలో పాటించ వలిసిన పద్దతులు గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, ఈ కెవైసి ప్రభుత్వం అప్డేట్ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పంటలకు ఈ-క్రాప్ చేయించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాడు, తాళ్ళూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయా గ్రామ రైతులతో కలిసి గత సంవత్సరం వేసిన పంటలు గురించి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్. జైనులాబ్దీన్ ఈ క్రాప్ బుకింగ్ ప్రాముక్యత, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం గురించి వివరించారు. ఈ క్రాప్ చేయించుకున్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని,ప్రీమియం కట్టుకునే రైతులు తప్పనిసరిగా పొలం పాస్ బుక్, ఆదార్ కార్డు, బ్యాంకు పుస్తకం, మొబైల్ నెంబర్ ,పంట సాగు ధృవికరణ పత్రం తప్పనిసరిగా మీ సేవ దగ్గరకు తీసుకోని వెళ్లి ప్రీమియం చెల్లించాలి అని తెలిపారు. తాళ్ళూరు,గుడిపాడు గ్రామాలలోని రైతులకు భసార పరీక్షా పత్రాలను అందజేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శేఖర్, సుబ్బారావు ,రైతులు పాల్గొన్నారు.

# పుల్లలచెరువులో 'సుపరిపాలనకు తొలి అడుగు'లో ఎరిక్షన్ బాబు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పట్టణంలో సుపరిపాలనకు తొలి ఏడాది సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఏడాది పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకెళుతుందని, ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గంలోనే 125 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కరేడు ప్రాంతంలో ఇండోసోల్ సంస్థకు భూ కేటాయింపులను వెంటనే రద్దు చేయాలి

## – ఒంగోలు అసెంబ్లీ కాంగ్రెస్ కన్వీనర్ బి.ఆర్ గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఉలవపాడు మండలం, కరేడు ప్రాంతంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం 8350 ఎకరాల పంట పొలాలను షిర్డీ అనుబంధ సంస్థ ఇండోసోల్ సంస్థకు సోలార్ పవర్ ప్లాంట్‌ను నిర్మించుకోవడానికి కేటాయిస్తూ ఆదేశాలు ఇవ్వడాన్ని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ఇటువంటి ప్రాజెక్టులు ఎక్కడైనా ఎందుకు పనికిరాని భూములలో పెడతారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పచ్చని పొలాలను, మామిడి తోటల భూములను కేటాయించడం రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న కక్ష ఈ చర్య ద్వారా చూపిస్తుందని తెలిపారు.

ఈ ప్రాంత రైతులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే, కరేడు గ్రామ రైతులపై అమానుషంగా పోలీసులు జులుం ప్రదర్శించడంను ఖండిస్తున్నట్లు గౌస్ పేర్కొన్నారు. తక్షణం ప్రభుత్వ ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించి సోలార్ పవర్ ప్లాంట్ కు కేటాయించిన భూములను రద్దు చేయాలని, లేనిపక్షంలో రైతుల తరపున కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాడతామని గౌస్ హెచ్చరించారు. కరేడు ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# భవిత సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని భవిత సెంటర్ ను సర్వ శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ పి. నాగేంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఎంపీపీ వన్ స్కూల్ ఆవరణలో ఉన్న భవిత సెంటర్ పర్యవేక్షణలో భాగంగా బుధవారం సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ పి నాగేంద్ర నాయక్ ఎంఈఓ పద్మావతి తనిఖీ చేయడం జరిగింది. భవిత సెంటర్లో 14 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలియజేశారు. ఈ విద్యార్థుల్లో విద్యా ప్రగతిని పరిశీలించి తమ ఆనందాన్ని పట్టుపరిచారు. భవిత సెంటర్ నిర్వాహకులను అభినందించారు. టిఎల్ఎం ద్వారా విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. ఫిజియోథెరపీ ద్వారా అందిస్తున్న సేవలను మండలంలోని వికలాంగుల తల్లిదండ్రులకు తెలియజేయాలని ప్రతి బుధవారం ఫిజియోథెరపీ జరుగుతుందని తెలియజేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## గుడ్ టచ్ బాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు తెలియజేసిన సీఐ రామారావు




దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తేవాలని దర్శి సీఐ వై రామారావు కోరారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థులకుఅవగాహన ను సిఐ వై. రామారావు, దర్శి ఎస్ఐ ఎం..మురళి కల్పించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, దర్శి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామారావు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన విద్యార్థులతో చర్చిస్తూ, వారు బాగా చదువుకోవాలని, సమాజంలో క్రమశిక్షణతో ప్రవర్తించాలని, తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం ఇవ్వాలని సూచించారు. "మీరు చదువులో మెరుగ్గా ప్రవర్తించి, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలి" అని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. అలాగే, పిల్లలకు "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్"ల మధ్య తేడా ఏమిటి? ఎలాంటి పరిస్థితుల్లో పెద్దల సహాయం తీసుకోవాలి? అనే విషయాల్లో స్పష్టమైన అవగాహన కల్పించారు. పిల్లలు ఎటువంటి అనుమానాస్పద పరిస్థితిని ఎదుర్కొన్నా భయపడకుండా గురువులకు లేదా పోలీసులకు చెప్పాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులతో కూడా ఆయన ప్రత్యేకంగా మాట్లాడి, పిల్లల పట్ల ప్రేమతో, శాంతంగా ప్రవర్తిస్తూ వారి భవిష్యత్తు కోసం ఎలా మార్గనిర్దేశనం చేయాలో కొన్ని విలువైన సూచనలు చేశారు. చివరిగా, విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ తరఫున పెన్నులు అందజేశారు. పిల్లలు ఎంతో ఆనందంతో ఈ కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మరింత జ్ఞానం, విశ్వాసం మరియు భద్రత పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి



పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రైవేటు కంపెనీ వాళ్లు పొగాకును కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని , మరోసారి ఇలా జరగకుండా రైతులు ప్రత్యామ్నయ పంటలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు, తూర్పు కొప్పెరపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి పాల్గొని పొలం పిలుస్తుంది ముఖ్యఉద్దేశ్యము అయిన అదునాతన పద్ధతులను ఉపయోగించి తక్కువ పెట్టుబడి తోటి అధిక ఫలసాయం పొందే విధంగా ప్రతి ఒక్కరూ పంటలు సాగు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం నల్లబర్లి పొగాకు పంట సాగు చేయవద్దని పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, అపరాల పంటలు సాగు చేయవలసిందిగా కోరారు .అదేవిధంగా ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా కౌలు కార్డు, గ్రామ రెవెన్యూ అధికారి గారిని కలిసి తీసుకోవాల్సిందిగా కోరారు. పంటలు సాగుచేయునపుడు తప్పనుసారిగా విత్తనసుద్ది చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో టి.కొప్పెరపాడు, తక్కెళ్లపాడు పంచాయితీ సెక్రటరీలు, అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.సునీత, నాయకులు పచ్చ శ్రీనివాసరావు, ఏనికపాటి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

## 'ఈకొత్త పెన్షన్లు పేదల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతాయి'

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమం బుధవారం చీమకుర్తి క్రిస్టియన్‌పాలెంలో యూనిట్ ఇంచార్జ్ యడ్లపల్లి రాంబ్రహ్మం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యడ్లపల్లి రామబ్రహ్మం మాట్లాడుతూ ఈ కొత్త పెన్షన్లు పేదల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతాయన్నారు. నిరుపేదలకు నిజమైన భరోసా కల్పిస్తున్నది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లేనన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ వార్డు కౌన్సిలర్ పాటిబండ్ల కోటయ్య ( డ్రైవర్)ను పరామర్శించడం జరిగింది అదేవిధంగా ఇంటింటికి తిరుగుతూ పరిపాలనలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు. క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ రమణయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, టిడిపి పట్టణ యూత్ అధ్యక్షులు గుడిపూడి అనిల్, పట్టణ మాజీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, ఎడ్లపల్లి సురేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కౌలు రైతులు ప్రతి ఒక్కరూ కౌలు కార్డు పొందాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని గమల్లపాలెం, వజ్జిరెడ్డిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు మాట్లాడుతూ కౌలు చేసుకునే ప్రతి రైతు కౌలు కార్డుకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ దరఖాస్తు కొరకు గ్రామ రెవెన్యూ అధికారిని, గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. నారాయణ, ఏఈఓ సిహెచ్ అజయ్ కుమార్, కే. రవి, పకృతి వ్యవసాయ సిబ్బంది, సురేష్, అమృత, జహిదా, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యులు హనుమంతరావుకు ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైద్య వృత్తిలో సుమారు 55 సంవత్సరాల సుదీర్ఘ ప్రజా సేవలు అందిస్తూ పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తూ ప్రజా డాక్టర్‌గా పేరొందిన డాక్టర్ పూరిమెట్ల హనుమంతరావు డాక్టర్స్ డే సందర్భంగా స్థానికులు ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన సన్మానించిన వారిలో నిర్వాహకులు ఉదయ్ నెట్ నిర్వాహకులు సాయి, శ్రీనివాసులు, రాము, ఝాన్సీ, ఉపాధ్యాయులు పీవీ రమణారావు, వంశి, విజయలక్ష్మి, మంజుల, పీవీ సుబ్బారావు శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతి సేవా సమితి అధ్యక్షులు కుర్ర ప్రసాద్ బాబు తదితరులు ఉన్నారు.

## కరేడులో గ్రామసభ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 4 తేదీ మధ్యాహ్నం 3గంటలకు మండలంలోని కరేడు గ్రామ సచివాల యము-1 నందు ఇండస్ట్రియల్ హబ్ స్థాపనకై భూసే కరణ కొరకై గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ కె.శ్రీనివాస రావు బుధవారం తెలిపారు. కరేడు గ్రామ ప్రజలు ఈ గ్రామ సభలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన తెలిపారు.

# 9న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

### సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య



పంగులూరు, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మిక కర్షక బంద్ ను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. బుధవారం పంగులూరు లో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గంగయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. కార్మికుల చట్టాలను ప్రభుత్వం రద్దు చేసిందని, 10గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు కదులుతున్నారని, పెద్ద పెద్ద సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఆరోజు వేతనాన్ని కూడా మానుకొని సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారని గంగయ్య అన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీలు, ఆశాలు, ఇంకా అనేక రకరకాల అసంఘటిత రంగ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. వీరికి మద్దతుగా దేశ ప్రజలంతా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు. . 9న జరిగే సమ్మెకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు అంతా కలిసి ఐక్యంగా మద్దతు తెలపాలని, సమ్మె ను జయప్రదం చేయాలని గంగయ్య కోరారు కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తలపనేని రామారావు,సిపిఎం మండల కమిటీ సభ్యులు మానం హరిబాబు, పూసపాటి సుబ్బరాజు, నాయపాము ప్రభాకర్, పి .ఏలియా పాల్గొన్నారు.

## బిఎస్పీ నూతన కార్యవర్గం ఎన్నిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి. గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా బిఎస్పి నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక భాగ్యనగర్‌లోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ఒంగోలు చిట్టిబాబు, ఉపాధ్యక్షులుగా వేల్పుల తిరుమల కృష్ణ యాదవ్, సలహాదారులుగా పి గురవయ్య, ఆర్ కొండయ్య, జిల్లా ఇన్చార్జిగా జడ ప్రసాద్ తో పాటు ఐదుగురు సభ్యులతో జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఒంగోలు చిట్టిబాబు మాట్లాడుతూ భారతదేశంలో నేటి పరిపాలనలో ఉన్న బిజెపి కాంగ్రెస్ పార్టీ లకు వ్యతిరేకంగా పోరాటం చేసేది ఒక్క బీఎస్పీ పార్టీ అని అన్నారు. అలాగే రాష్ట్రంలో పరిపాలిస్తున్న తెలుగుదేశం పార్టీ బహుజనులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వసంత్, ఆంజనేయులు కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## కంభాలపాడులో ఆశా వర్కర్ పోస్టుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని కంబాలపాడు లో ఆశా కార్యకర్తల పోస్ట్ కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వైద్యాధికారి శరత్ చంద్ర కోరారు. ఈనెల ఆరో తేదీ లోపు ప్రాథమిక హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కు దరఖాస్తును స్వయంగా అందించి రసీదు పొందాలన్నారు. దరఖాస్తుదారులు మహిళ అయి స్థానికంగా నివసిస్తూ, పదవ తరగతి ఉత్తీర్ణత పొంది, 25 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి వివాహితై ఉండాలన్నారు. వితంతువులు, విడాకులు పొందిన లేదా విడిపోయిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు నివాస ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, బిపి ఎల్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం ను జతపరచాలన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం పథకాల కరపత్రాల ఆవిష్కరించిన తెదేపా నాయకులు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు బుధవారం నిర్వహించారు. దోర్నాలలోని అమ్మవారి శాలబజార్లో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం టి. ఎన్.టీ.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసి దేశంలో అవమానాలు పొందిన ఆంధ్ర రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధానిగా పనులు పునః ప్రారంభించి నిర్మాణాలను ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అన్నపూర్ణగా, ఆంధ్ర రాష్ట్రానికి ఆయువు పట్టుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. రైల్వే జోన్, దేశ, విదేశాల నుంచి పరిశ్రమలు, పెట్టుబడుల రాకతో అభివృద్ధి పరుగులు పెడుతూ లక్షలాది ఉపాధి, ఉద్యోగావకాశాలు కలుగనున్నాయని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని, అదే ఆశయంతో శ్రమిస్తూ, ఫ్యాక్టరీ ప్రైవేటుపరం కాకుండా కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేల కోట్లు సమీకరించి అండగా నిలుస్తున్నారన్నారు. మహిళా సోదరీమణులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అయిన "ఉచిత గ్యాస్" కార్యక్రమం అమలు చేస్తున్నామని, మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత బస్ హామీని స్వాతంత్ర్య దినోత్సవం నుంచి నెరవేర్చనున్నారని పేర్కొన్నారు. కూటమి పార్టీల నాయకత్వం లో అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో రాష్ట్రం త్వరలోనే దేశంలో అగ్రగామిగా నిలవడం ఖాయమన్నారు. కేవలం సంవత్సర కాలం లోనే ఇన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు. ఎస్కే మాబు. మాజీ సర్పంచ్ గోపాల్, ఈదర మల్లయ్య, చంటి జెడి లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షులు పప్పుతి దేసు నాగేంద్రబాబు, దేవయ్య, కటికల దానం, ఎలకపాటి చెంచయ్య, పఠాన్ ఖాన్, దుగ్గెంపూడి చెన్నారెడ్డి, తంగిరాల చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ, తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించిన ఏడుగురు అరెస్టు: డిఎస్పీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శంఖవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 301,302 లోని 95 సెంట్లు భూమికి నకిలీ పత్రాలు సృష్టించి 15 కోట్లు విలువ చేసే భూమిని కబ్జా కు ప్రయత్నించిన 7 గురుని అరెస్ట్ చేసినట్లు కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు. స్థానిక సీఐ కార్యాలయంలో బుధవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం గ్రామ పరిధిలోని సర్వే నెం 301,302 లో 0.95 సెంట్లు 15 కోట్లు విలువ చేసే భూమికి 14 మంది కలిసి కుట్ర పన్ని అక్రమంగా కాజేయాలని ఉద్దేశ్యంతో నకిలీ పత్రాలను సృష్టించి అస్థలాన్ని ఆక్రమించి అమ్ముకోవాలనే పన్నాగం పొందారు. ఈ క్రమంలో స్థలం యజమాని పోలంరెడ్డి మాలకొండారెడ్డి కనిగిరి పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ ఆధ్వర్యంలో సీఐ ఖాజావలి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కనిగిరి సర్వేయర్, కనిగిరి తహశీల్దార్, కనిగిరి సబ్-రిజిస్టర్ ఆఫీస్ నుండి సంబంధిత రికార్డులు డాక్యుమెంట్స్ తెప్పించుకొని పూర్తి విచారణ అనంతరం 14 మందిపై నేరం రుజువు అయింది. ఈ కేసుకు సంబంధించి వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి కి చెందిన గోన బర్నబాస్, అన్నపురెడ్డి కొండారెడ్డి, జుటికే దిల్వాన్, ముక్కు వెంకటేశ్వర్లు, ఇమ్మడి చెరువు గ్రామానికి చెందిన ముక్కు వెంకట శ్రీరాములు రెడ్డి, హనుమంతునిపాడు మండలం దొడ్డిచింతల గ్రామానికి చెందిన సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సీఎస్ పురం పట్టణానికి చెందిన బలభద్ర రవి లను విశ్వసనీయమైన సమాచారం మేరకు మంగళవారం రాత్రి కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి ఎస్సై టి శ్రీరామ్, హనుమంతునిపాడు ఎస్సై కె మాధవరావు మరియు సిబ్బందితో కలిసి 7 మందిని అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్స్ ను స్వాధీనపరచుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరపరచారు. మిగిలిన వారిని వెంటనే త్వరలోనే అరెస్ట్ చేస్తామని డిఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్, సీఐ ఖాజావలి, ఎస్సైలు టి.శ్రీరామ్, కె.మాధవరావు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

# నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో 'నచ్చర్ దా నేచర్'



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో అట్టహాసంగా నచ్చర్ దా నేచర్ కార్యక్రమం స్థానిక నారాయణ పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో 4 వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ, విద్యార్థులందరితో పచ్చదన పరిశుభ్రత గురించి చెట్ల యొక్క పెంపకాల గురించి వాటి రక్షించుకునే విధానం తెలియపరుస్తూ ర్యాలీగా స్థానిక పురపాలకశాఖ ఆఫీస్ లో ని కమిషనర్ వై.. రామకృష్ణయ్య ఈ కార్యక్రమాన్ని చేపట్టిన విద్యార్థినీ విద్యార్థులు అందర్నీ కూడా అభినందించి ప్రజలు చెట్లు యొక్క రక్షణ తీసుకొని ఈ మానవాళికి ఉపయోగపడే మంచి పని చేస్తున్నందుకు నారాయణ విద్యార్థులందరికీ కూడా అభినందించారు. అదేవిధంగా తాసిల్దార్ గారి కార్యాలయంలోని తాసిల్దారు బ్రహ్మయ్య తమ యొక్క చక్కని సందేశాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. అదే ర్యాలీగా స్థానిక పోలీస్ స్టేషన్ మీదగా సాగింది ఎస్.ఐ. కృష్ణయ్య విద్యార్థులను ఉద్దేశించి ప్రజల యొక్క రక్షణ తో పాటు మొక్కల రక్షణ మన నేచర్ యొక్క సంరక్షణ తప్పనిసరిగా అందరు బాధ్యతగా తీసుకొని ముందుకు పోవాలని సందేశాన్ని ఇచ్చారు. మెయిన్ బజార్ నుండి ర్యాలీ తో బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించడం జరిగినది. ప్రజలకు అవగాహనగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రామకృష్ణ ఈ నచ్చర్ దా నేచర్ యొక్క కార్యక్రమాన్ని ప్రజలు అందరు కూడా సహకరించాలని పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రజలందరి చైతన్యంగా చెట్లు నాటడం వాటిని సంరక్షించటం చేయటం వల్ల అందరి జీవితాలలో సంతోషాన్ని నింపాలనే ఉద్దేశంతో తన సందేశాన్ని తెలియపరిచారు.



# కొండపేట గ్రామంలో పీర్ల పండుగకు

# ముస్తాబైన పీర్లు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం కొండపేట గ్రామంలో పీర్ల పండుగకు ముస్తాబయిన పీర్లు 3న గురువారం చిన్న సరిగేసు, 4న శుక్రవారం పగలు సరిగేసు, 5న శనివారం పెద్ద సరిగేసు, 6వ తేదీ ఆదివారం స్థానాలు ( షహదత్ ) నిర్వహించడం జరుగుతుందని కొండపేట పీర్ల చావిడి ముజావరులు తెలియచేశారు. ప్రజలు, భక్తులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని పీర్ల పండుగను జయప్రదం చేయగలరని కోరుకుంటున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్ళూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టినటువంటి, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి ప్రజలకు తెలిపారు. సీనియర్ నాయకులు మానం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి అంటూ జరిగిందంటే అది కేవలం ఒక తెలుగుదేశం పార్టీకి మాత్రమే సొంతమన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం అంకెలు గారడీ తప్ప చేసిన అభివృద్ధి శూన్యం, అని అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్రావు బీసీ నాయకులు పిన్నిక రమేష్ బాబు మాట్లాడుతూ3000 పెన్షన్ 4000 రూపాయలకి పెంచిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికి మాత్రమే సొంతం. లబ్ధిదారులకు, ప్రతి నెల పెన్షన్ నేరుగా లబ్ధిదారులు ఇంటి వద్దకే వచ్చి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. సీనియర్ నాయకులు కైపు రామకోటిరెడ్డి యువ నాయకుడు ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించడం జరుగుతుందని ఏదైతే ఎన్నికల్లో హామీ ఇచ్చామో చెప్పిన విధంగానే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లులు ఖాతాలో జమ కావడం జరిగిందని తల్లిలందరూ ఆనందం వ్యక్తం చేశారని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మారం వెంకా రెడ్డి, ఐ.కృష్ణారెడ్డి, ఆదినారాయణ, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫసల్ భీమాయోజన పథకంపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్ పంటలకు సంబంధించి వేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన పథకం కింద భీమారుసుం చెల్లించి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం అదేవిధంగా వెంకటాయచెరువు గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించిన ఏఈఓ మాట్లాడుతూ ఖరీఫ్ సీజనుకు జిల్లాలో కంది,వరి,సజ్జ,మిర్చి, నువ్వులు,పత్తి పంటలను అధికారులు ఎంపిక చేసినట్లు రైతులు భీమాచెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు కావలసిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించాలని ఏఓ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు జి.రామశారద, పి.రవి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పి.నాగులవరం, గుడిపాటిపల్లిలో 'పొలం పిలుస్తుంది'



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో పి.యన్.వరం, గుడిపాటిపల్లి గ్రామాలలో బుధవారం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భూసార పరీక్ష మట్టి నమూనాలను ఎలా తీయాలో వివరించారు. పంట పంట సాగు పత్రాల ఉపయోగాలు గురించి వివరించారు. పంట సాగు పత్రాలు తీసుకోవడం వలన విత్తనాలు, ఈ-క్రాప్ బుకింగ్, క్రాప్ ఇన్సూరెన్స్ అర్హులు అని వివరించారు. భూసార పరీక్ష కార్డులు రైతులకు పంపిణీ చేశారు, భూసార పరీక్ష కార్డుల ఆధారంగా ఎరువులు వేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్. జిలాన్, నవ్య, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటికి చంద్రబాబు మోసాలను తీసుకెళ్దాం: మేరుగ





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎన్నికల హామీలను త్రికరణ శుద్ధితో అమలు చేస్తామని చెప్పి చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఓట్లు వేయించుకొని మోసం చేశారని ఈ మోసాలను ఇంటింటికి తీసుకువెళ్దామని వైయస్సార్సీపి బాపట్ల జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో బుధవారం టిడిపి ఇంటింటికి వంచన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు తుమాటి మాధవరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాపట్లలో రీకాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు నేరుగా నాగార్జున, నియోజకవర్గ సమన్వయకర్తలు కోన రఘుపతి, వెంకటేష్, ఈవూరి గణేష్, వరికూటి అశోక్ బాబు, హనిమిరెడ్డి ప్రారంభించారు. చంద్రబాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ తో కూడిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ టిడిపి పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంట ప్రజలను మభ్యపెట్టిందని వారి మోసాలను ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వైయస్ఆర్సీపీ రాష్ట్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల విషయంలో మాట తప్పారని అందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని పార్టీ అధినేత వైయస్ జగన్ రూపొందించారని ఇంటింటికి వచ్చే మంత్రులు టిడిపి ఎమ్మెల్యేలను నిలదీయాలన్నారు.




## విద్యుత్తు భద్రతా వారోత్సవాల ర్యాలీ

చీరాల, మేజర్‌న్యూస్: జాతీయ విద్యుత్ భద్రత వారో త్సవాల్లో భాగంగా చీరాల వాడరేవు రోడ్ లోని విద్యుత్ కార్యాలయం వద్ద చీరాల ఈఈ గారైన జాన్ తామస్ ఆధ్వ ర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా విద్యుత్ ఉద్యోగులతో ర్యాలీలో పాల్గొని విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఈఈ జాన్ థామస్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా సమయంలో ప్రజలు చాలా ప్రమాదంగా ఉండాలన్నారు. తరచూ జరుగు తున్న విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఈఈ వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల, పర్చూరు డిప్యూటీ ఈఈలు బి.హరిప్రసాదరావు, జె.శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో సంక్షేమాభివృద్ధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండల టిడిపి నాయకులు అన్నారు. సిఎస్ పురంలో ప్రభుత్వం గొర్రెలు,మేకలకు నట్టల నివారణకు పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.రమేష్, నాయకులు మందులువేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి అన్నిరంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు అందులో భాగంగా గొర్రెలు, మేకలు, పశుపోషకులకు వ్యాధులు రాకుండా పశువైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో జీవాలను పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నట్లు అభివృద్ధి సంక్షేమం టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ డాక్టర్ రమేష్,పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్,షీప్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు తోడేటి గోపి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు బొబ్బూరి రమేష్, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), లక్ష్మయ్య, వెంకటకొండయ్య, కోటిరెడ్డి, పశువైద్య సిబ్బంది ఆదినారా యణ, గొర్రెల పెంపకందార్లు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన బోగోలు బ్రహ్మం అనునతను తూర్పు గంగవరం గ్రామంలో మంగళ షాప్ పెట్టుకొని జీవిస్తున్నారు. పెద్ద కుమారుడు మహేష్ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు స్థానిక ఎస్సై ఎస్ మల్లికార్జున రావు తెలిపిన వివరాల ప్రకారం భౌగోలు బ్రహ్మంకు ఇద్దరు కుమారులు కలిగినట్లు పెద్ద కుమారుడు మహేష్ ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్‌గా పల్లమల్లి దేవరపాలెం చంద్రపాడు అన్నవరం గ్రామాల్లో పనిచేసుకుంటున్నట్లు, ఎక్కడ కూడా రెండు నెలలు కంటే ఎక్కువ పని చేయకుండా , సుమారు మూడు నెలల నుండి ఏమి పని చేయకుండా తాగి తిరుగుతూ, ప్రతిరోజు మద్యం తాగి వచ్చి రాత్రికి వారి తల్లిదండ్రులతో గొడవపడు తున్నట్లు , ఆ క్రమంలో ది. 1 తేదీన రాత్రి 10 గంటల సమయంలో మద్యం తాగి వచ్చి వారి తల్లిదండ్రులతో గొడవ పెట్టుకున్నట్లు,అదే విధంగా నేను చనిపోతానని వారి తల్లిదండ్రులను బెదిరించి ఇంట్లో ఉన్న చీర తీసుకొని బయటికి వెళ్లిపోయినట్లు, తరువాత ఫిర్యాదు మరియు ఫిర్యాదు భార్య తమ కుమారుడు మహేష్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తలేదు, ఇలా ప్రతిరోజు గొడవ పెట్టుకుంటూ ఉంటాడు కదా అనుకొని ఉన్న ట్లు, మరుసటి రోజు అనగా 2 తేదీన ఉదయం 6 గంటల సమయంలో తూర్పు గంగవరం గ్రామానికి చెందిన తెలిసిన వ్యక్తులు ఫిర్యాదుకు ఫోన్ చేసి మీ కుమారుడు మహేష్ గంటి గంగమ్మ గుడి వద్ద ఉన్న వృద్ధాశ్రమం ముందు ఉన్న చెట్టుకు ఉరివేసుకొని చనిపో యినాడు అని చెప్పినట్లు, తర్వాత ఫిర్యాది వెళ్లి చూసుకోనుగా తమ కుమారుడు వృద్ధాశ్రమం ముందు ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్టు నిర్ధారించుకొని ఫిర్యాది తగు చర్య నిమిత్తము రిపోర్ట్ ఇచ్చినారు. రిపోర్టు పైన తాళ్లూరు ఏఎస్ఐ జి మోహన్ రావు కేసు నమోదు చేశారు మరియు ఎస్ఐ ఎస్.మల్లికార్జునరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైసిపి తప్పుడు ప్రచారాలు టిడిపి శ్రేణులు తిప్పికొట్టాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని 6 వ వార్డులో, మార్కాపూర్ రూరల్ లోని దరిమడుగు గ్రామంలో, కర్లపాడు మండలంలోని తర్లుపాడు గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెడలి పాంప్లెట్లు పంచి భూత్ ఇన్చార్జిలతో మై టి డి పి యాప్ లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జి లు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లికి ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలం లోని బోయినవారిపాలెం గ్రామంలో కొలువు దిరిన శ్రీ పోలేరమ్మ అమ్మవారికి నైవేద్య కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా పోలేరమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం గ్రామ మహిళల అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో మహా నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో బోయిన కేశవులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బదిలీ ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఉద్యోగికి బదిలీ తప్పనిదని కాబట్టి ఇక్కడ ఎలా విధులు నిర్వహించారో మరో పాఠశాలలో కూడా అలాగే పని చే సి మరింత ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర యుటిఎఫ్ నాయకులు కోమ్మోజి శ్రీనివాసరావు సూచించారు.మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ,బదిలీపై వెళ్లిన 8 మంది ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులైన డి.నారాయణరెడ్డి, కె.నాగేశ్వరరావు, ఎ.వీరాచారి, బి.చెంచురెడ్డి, పి.బ్రామ్మాయ్య, ఎన్.శ్రీరమణ, జి.హమిలాదేవి,ఎమ్.రాజశేఖర్ లకు ప్రధానోపాధ్యాయులు నన్నపనేని రవి ఆద్వర్యంలో ఘనంగా వీడుకోలు మరియు సన్మాన కార్యక్ర మం నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర యుటిఎఫ్ నాయకులు కోమ్మోజి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు నన్నపనేని రవి ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. అనంతరం కోత్తగా వచ్చిన నూతన ఉపాధ్యా యులకు ఆహ్వాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఆసోది సుదర్శన్ రెడ్డి, కే.నాగరాజు, మరియన్ బాబు, ఎం.రమ ణమూర్తి, టి.వినయ్,ఎల్.శివ ప్రసాద్, పిడి అనిల్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కుమార్, రామదండు సభ్యులు, గ్రామ పెద్దలు, ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందించే పథకాలను రైతుల సద్దినం చేసుకోవాలని చీరాల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రత్నకుమారి అన్నారు. బుధవారం చీరాల మండలం కావూరివారిపాలెం, దేవినూతల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అధికారి రత్నకుమారి మాట్లాడుతూ పచ్చి రొట్టి పైర్లను వాడుకోవడం వలన భూమి యొక్క భౌతిక లక్షణాలు మెరుగుపడి.. భూమిలో జంతు జాలం వృద్ధి చెందుతుందని చెప్పారు. అదేవిధంగా భూముల పోషకాలు లభ్యత పెరిగి పంట దిగుబడి నాణ్యత పెరుగుతుందన్నారు. ఉద్యానశాఖ అధికారి అలేఖ్య మాట్లాడుతూ ప్రస్తుతం స్టింకర్లు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, వ్యవసాయ అధికారి నిర్మలదేవి, వెటర్నరీ అసిస్టెంట్ గేయ, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన ఉపాద్యాయుల వీడ్కోలు సమావేశాన్ని ఆత్మీయ అనుబంధాలతో ఘనంగా నిర్వహించారు. బదిలీల ప్రక్రియలో భాగంగా పాఠశాల నుండి వెళ్ళే ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ, పాఠశాలకు నూతనంగా వచ్చిన గురువులకు సాదర స్వాగతం పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాశాఖాధికారిగా విశేష సేవలందించి బదిలీపై వెళుతున్న బి.మాల్యాద్రి మంచితనాన్ని, వృత్తి నిబద్ధతను గుర్తుచేసుకుని, భావోద్వేగానికి గురయ్యారు. పదోన్నతిపై ప్రధానోపాధ్యాయునిగా,రాచర్ల ఎంఈవో- 1 గా వెళ్ళిన మొయినుద్దీన్ విద్యా సేవలను ప్రశంసించారు. బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుల వైజ్ఞానిక అనుభవాలను,అనుబంధాలను గుర్తు చేసుకుంటూ, అనుభూతి చెందారు. అనంతరం ఉపాధ్యాయులకు జ్ఞాపికలను, బహుమతులను అందిస్తూ ఆప్యాయతానురాగాలను పంచుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే కందుల





తర్లుపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగాతర్లుపాడులో స్థానికఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, స్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల. నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోంది. గ్రామ స్థాయిలో నీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ తొలి అడుగు ద్వారా ప్రజలకు నమ్మకాన్ని కలిగించాం, అని,ఇప్పటికే అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం, పెంచిన పెన్షన్లు అందించటం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, తల్లికి వందనం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలోకి 15 వేలు జమ చేయడంజరిగిందని, ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకంతో మూడు విడతలగా రైతన్నలకు 20,000 పెట్టుబడి సాయం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.9 లక్షల 70 వేల కోట్లు అప్పుచేసి మాజీ సీఎం జగన్ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. అప్పు చేసిన లక్షల కోట్లు ఏమయ్యాయి ఎక్కడికి పోయాయని గతప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వం నవరత్నాల పథకాలకు 2 లక్షల కోట్లు ఖర్చు చేసిందని మిగతా 7 లక్షల కోట్లు ఏమయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమం లోమాజీ జడ్పిటిసి రావి బాషాపతి రెడ్డి,తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నప రెడ్డి, తర్లుపాడు గ్రామకమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, యాదవ్ వాణిజ్య విభాగ సభ్యులు పుచ్చనోతల గోపినాధ్ చౌదరి,ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి కంచర్ల కాశయ్య, తర్లుపాడు మండల అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, తర్లుపాడు మండల సీనియర్, నాయకులు ఈర్ల వెంకటయ్య,కాళంగి శ్రీనివాసులుయాదవ్, గుర్రపుశాల నరసింహ, నంబుల లక్ష్మయ్య యాదవ్, కోటపాటి వెంకటరెడ్డి, నంద్యాల కాశయ్య, బొంబాయివలి, మేకల అచ్చిరెడ్డి, తర్లుపాడు హైస్కూల్ చైర్మన్ వెన్నా రాజా రాం రెడ్డి,తర్లుపాడు టిడిపి నాయకులు గోసు వెంకటేశ్వర్లు, నంబుల లక్ష్మయ్య,షేక్ ఖాసీం వలి, ఈర్ల పెద్ద కాశయ్య, వనపర్తి నాగేంద్ర, షేక్ అఫ్రోజ్, షేక్ ఓం, మహబూబ్, బాషా, జాన్ బనియన్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి ఎంపిటిసిల గైర్హాజరుపై మండలంలో చర్చ

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరగ వలసిన మండల సర్వసభ్య సమావేశం తగినంత మంది ఎంపిటిసిలు రాకపోవడంతో కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా మంగళవారంనకు వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఓ ప్రకటించారు. రెండవరోజు మంగళవారం కూడా మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు,అరివేముల ఎంపిటిసి మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, మరోఇద్దరు ఎంపిటిసిలు మాత్రమే కార్యాలయానికి రావడంతో కోరంలేదని మరలా వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఓ ప్రకటిం చడంతో మండలంలో ఎంపిటిసిల గైర్హాజరుపై

## అసమ్మతినా తిరుగుబాటా అని సందేహాలు

తీవ్రచర్చ జరుగుతూ అసమ్మతినా తిరుగుబాటా అని మండల నాయకుల్లో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. మండలంలో మొత్తం 13ఎంపిటిసి సభ్యులు ఉండగా ఎంపిపి సహా వైసిపికి పదకొండు మంది, టిడిపి ఎంపిటిసి ఒకరు,స్వతంత్ర ఎంపిటిసి ఒకరు ఉన్నారు.ఎంపిపి సహా పదకొండు మంది ఎంపిటిసిలు,వైసిపి అనుకూల స్వతంత్ర ఎంపిటిసి ఒకరు మొత్తం 12మంది ఎంపిటిసిలలో మొదటి రోజు ఎంపిపి ఒక్కరే హాజరు కావడం రెండవరోజు మంగళవారం మరోఇద్దరు ఎంపిటిసిలు మాత్రమే కార్యాలయానికి రావడంపై అసలు మండల వైసిపి ఎంపిటిసిలలో ఏమిజరుగుతుంది అనే సందేహం నెలకొని ఎంపిటిసిలు ఎంపిపిపై ఆసమ్మతినా లేక తిరుగుబాటు చేశారా మరేవైనా కారణాలు ఉన్నట్లా అని మండలంలో తీవ్రచర్చ జరుగుతుంది.మండల పరిషత్ నిధులు పెద్దమొత్తంలో ఉన్నట్లు ఎంపిటిసిల కు నిధులు కేటాయించడం లేదని అసంతృప్తి ఎంపి టిసిలో ఉన్నట్లు అనుమానాలు.వైసీపీ అధిష్ఠానం పెద్దలు కల్పించుకుని సమస్యను సరిచేస్తారా లేదా అనే విషయం కొన్నిరోజులు వేచిచూడాలి. తదుపరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించే అంశం పై తగిన నిర్ణయంతీసుకోలేదనిఎంపిడిఓ తెలిపారు.

# రేషన్ సకాలంలో పంపిణీ చేయాలి: తహశీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో రేషన్ సరుకులు సమయపాలన పాటించి సకాలంలో పంపిణీ చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు.మండలంలో రేషన్ పంపిణీలో తక్కువ శాతం నమోదు అయిన ఏడు రేషన్ షాపుల డీలర్లకు నోటీసులు ఇచ్చినట్లు రేషన్ పంపిణీ తక్కువశాతం నమోదుపై సమాధానం తెలిపినట్లు తహశీల్దార్ తెలిపారు.ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో రేషన్ డీలర్లు సమయపాలన తప్పనిసరిగా పాటించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హుస్సేన్ తెలిపారు.

## పంటలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కొత్తకోట, సంజీవరాయుని పేట గ్రామము మిరప పంటలు మరియు టమోటా పంట ను పరిశీలించడం జరిగింది టమోటా పంటలో ఆకు మాడు తెగులు ఎక్కువగా ఆశించిందన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ పలు సలహాలు, సూచనలు చేశారు.



## తప్పిపోయిన బాలిక

### గంటల వ్యవధిలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన తాలూకా పోలీసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :తప్పిపోయిన బాలికను గంటల వ్యవధిలోని తాలూకా పోలీసులు గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేరిన ఘటన బుధవారం ఒంగోలులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఒంగోలులో వెంకటేశ్వర కాలనీకి చెందిన దాసరి వెంకాయమ్మ, సత్యంల కుమార్తె దాసరి కోటమ్మ (6) బుధవారం మధ్యాహ్నం సుమారు 3 గంటలకు ఆడుకుంటూ తప్పిపోయింది. బాలిక అమ్మానాన్నలు ఒంగోలు తాలుకా సిఐ విజయ కృష్ణని కలిసి విషయం తెలియజేశారు. సిఐ సిబ్బందిని అలెర్ట్ చేశారు. చుట్టుపక్కల వెతికించి, సాయంత్రం 6 గంటలకి బాలికని కనిపెట్టి తల్లిదండ్రులకి అప్పగించారు. 3 గంటల వ్యవధిలోనే తప్పిపోయిన బాలిక కోటమ్మని ఆమె తల్లిదండ్రులకి అప్పగించారు. పోలీసులకు ఆయా తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరి మృతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని ఓబాయిపల్లి గ్రామం సమీపంలో గల టవర్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని వ్యక్తి మృతి చెందాడు, కలుజువ్వాలపాడు నుండి కొండారెడ్డి పల్లికి ద్విచక్రవాహనం పై మేకనబోయిన వెంకటస్వామి వెళ్తుండగా నాతనం పల్లి నుండి కలుజువ్వా లపాడు ద్విచక్రవాహనం పై తంగిరాల కాశయ్య వెళ్తుండగా రెండు ఢీ కొనడం తో కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మేకనబోయిన వెంకటస్వామి అక్కడి కక్కడే మృతి చెందాడు మృతిడి వయసు (65 )సంవత్సరాలు కాగా విషయం తెలుసుకున్న తర్లుపాడు ఎస్ ఐ బి బ్రాహ్మనాయుడు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై నాగరాజు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని నాలుగు కూడలిలో బుదవారం ఎస్సై వై.నాగరాజు వాహనాల తనిఖీ చేపట్టారు.వాహనదారులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ నాగరాజు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి టూ వీలర్ వెహికల్‌కు నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేని ఎడల బండ్లను సిజ్ చేస్తామని హెచ్చరించారు.

## ఆశావర్కర్ పోస్టుకు నోటిఫికేషన్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు, చెన్నపునాయునిపల్లె గ్రామాల సచివాలయం పరిధిలో ఖాళీగాఉన్న ఆశా కార్యకర్త పోస్టుకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి మురళి తెలిపారు. ఆశా కార్యకర్తకు పదవతరగతి ఉత్తీర్ణులయి ఉండాలని అదేవిధంగా స్థానికురాలు వివాహిత అయి ఉండాలని అర్హత కలిగినవారు ఈనెల 6వతేదినాటికి సిఎస్‌పురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారికి దరఖాస్తులు సమర్పించాలని వైద్యాధికారి తెలిపారు.